ప్రజాశక్తి

గురువారం 26 డిసెంబర్ 2024   8 పేజీలు

గుంటూరు   పల్నాడు

డీలర్‌షిప్ కోసం డీలింగ్

రేషన్ దుకాణంలో సరుకుల కోసం వచ్చిన కార్డుదారులు (ఫైల్)

- పోస్టులకు పెరిగిన గిరాకీ
- అధికార పార్టీ నేతల ప్రసన్నం కోసం యత్నాలు
- చేతులు మారుతున్న రూ.లక్షలు
- రేషన్ డిపోల పునర్ వ్యవస్థీకరణలో రాజకీయ నేతల ఒత్తిళ్లు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

జిల్లాలో రేషన్ డిపోల పునర్ వ్యవస్థీకరణలో ప్రక్రియలో రాజకీయ నేతల ఒత్తిడి అధికంగా ఉన్నట్టు తెలిసింది. ప్రస్తుతం ఉన్న 972 రేషన్ డిపోలకుగాను 332 దుకాణాలకు డీలర్లు లేరు. వీటి భర్తీకి అధికారులు దశల వారీగా నోటిఫికేషన్లు జారీ చేస్తున్నారు. రేషన్ డిపోల పునర్ వ్యవస్థీకరణ ప్రక్రియపై ఒక్కోచోట ఒక్కో పద్ధతిని పాటిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కనీసం 450 నుంచి 500 కార్డులు, పట్టణ ప్రాంతాల్లో 600 కార్డులు, గుంటూరు నగరంలో 800 కార్డులకు ఒక డీలర్లు ఉండాలన్న పద్ధతిలో కొత్త డిపోల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోంది.

ప్రస్తుతం రేషన్ డిపోలన్నీ స్టాకు పాయింట్‌లుగా ఉన్నాయి. మండల స్థాయి గిడ్డంగి నుంచి బియ్యం, ఇతర నిత్యావసర వస్తువులు డిపోకు చేరతాయి. డిపో నుంచి ఎమ్‌డియు వాహనం దారుడికి ఇస్తారు. ఎమ్‌డియు వాహనం నిర్వహకులు రేషన్ సరుకులను వినియోగదారులకు అందిస్తున్నారు. డీలర్లకు బియ్యం తమ వద్ద నుంచి ఎమ్‌డియు వాహనం దారుడికి ఇచ్చినందుకు కిలోకు రూపాయి కమీషన్ అందుతోంది. ఈ నేపథ్యంలో ఒక్కో డీలరుకు ప్రస్తుతం సగటున రూ.10 వేల వరకు ఆదాయం వస్తుంది. అయితే అందరికీ రూ.10 వేలు కచ్చితంగా రావడం లేదు. కొంత మందికి తక్కువ, మరికొంత మంది ఎక్కువ ఆదాయం వస్తోంది. అదే వాహనం దారుడికి రూ.21 వేలు వేతనంగా గత ప్రభుత్వం ప్రకటించింది.

కూటమి ప్రభుత్వం ఈ విధానంలో మార్పులు చేయలేకపోయింది. డీలర్ల సంఖ్యను పెంచడానికి మాత్రం ప్రాధాన్యమిస్తుంది. వాహన దారుడు నిత్యావసర వస్తువులు ఇస్తుండగా స్టాక్ పాయింట్‌గా ఉండే డిపోల సంఖ్య పెంచాల్సిన అవసరం ఏమిటని ఇప్పటికే పనిచేస్తున్న సీనియర్ డీలర్లు ప్రశ్నిస్తున్నారు. వాహనాలను తొలగించి తమకు పూర్తిగా అప్పగించాలని కోరగా అందుకు న్యాయపరమైన చిక్కులు ఉన్నాయని అధికారులు చెబుతున్నట్టు డీలర్లు వాపోతున్నారు. అయితే ఇప్పటికేచాలా ప్రాంతాల్లో డీలర్లు, ఎమ్‌డియు వాహనదారులు కలిసి రేషన్ సరుకులు దారి మళ్లించి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు లేకపోలేదు. ప్రధానంగా రేషన్ మాఫియాతో పలువురు డీలర్లకు సంబంధాలు ఉన్నాయి. ఎమ్‌డియు వాహనదారులు కూడా వినియోగదారులకు బియ్యం ఇవ్వకుండా కిలోకు రూ.10 నుంచి రూ.15 వరకు నగదు ఇస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.

ప్రస్తుతం తెనాలి ఆర్‌డివో పరిధిలో 152 దుకాణాలకు డీలర్లను

▶ 2లో

గుంటూరులో మనుస్మృతి ప్రతులు దహనం చేస్తున్న కెవిపిఎస్, సిఐటియు నాయకులు

మనుస్మృతి దహనం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక 41వ డివిజన్, పుచ్చలపల్లి సుందరయ్య నగర్‌లో కెవిపిఎస్, సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం మనుస్మృతి దహనం చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ నాయకులు జి.లూదర్‌పాల్ మాట్లాడుతూ మనుస్మృతి దేశ ప్రజలను కులాలుగా, వర్గాలుగా విభజించిందని, శ్రమ దోపిడీకి కారణం అయ్యిందన్నారు. పుట్టుకతోనే మనుషుల్ని అనవమానులంగా చేసిన ఈ మనుస్మృతిని దహనం చేసి, మనుషులు అందరికీ మానవీయ విలువలు, సమాన హక్కులు కలుగచేసిన రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు షేక్.మస్తాన్‌వలి, ఎన్.సత్యనారాయణ, ఎస్.పద్మనాభుడు, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రోత్సాహంతోపాటు ఆర్థికంగా ఇచ్చే సహకారంతో ఇంటి కలను సాకారం చేసుకుందామని భావించిన వారు చివరికి అప్పులపాలయ్యారు. కనీసం వేడినీళ్లకు చన్నీళ్లన్నట్లు వస్తాయనకున్న బిల్లులు కూడా రాకపోవడంతో మరింత అప్పులు చేసి పనులు పూర్తి చేసుకున్నారు. ప్రస్తుతం ఆ బిల్లులను చెల్లిస్తామని కూటమి ప్రభుత్వం చెప్పడంతో వాటి కోసం లబ్ధిదార్లు నిరీక్షిస్తున్నారు.

అప్పటి బిల్లుల కోసం ఇప్పటికీ నిరీక్షణే!

- ఎన్‌టిఆర్ గృహ నిర్మాణంలో నిలిచిన చివరి బిల్లు
- పనులు పూర్తి చేసి ఆరేళ్లుగా ఎదురుచూస్తున్న లబ్ధిదార్లు
- ప్రభుత్వ ఆదేశాలతో సర్వే పూర్తి చేసి నివేదించిన సిబ్బంది
- మండలంలో 672 మందికి రూ.1.16 కోట్లు పెండింగ్

ప్రత్తిపాడు మండలం వంగిపురంలో లబ్ధిదారులను సర్వే చేస్తున్న గృహ నిర్మాణ శాఖ సిబ్బంది

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

గత టిడిపి ప్రభుత్వ హయాంలో 2016-19 మధ్య ఎన్‌టిఆర్ గృహ నిర్మాణం పేరుతో మండలంలో పలువురికి ఇళ్లను మంజూరు చేశారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.1.5 లక్షలు చొప్పున ప్రభుత్వం సాయం చేస్తుందని ప్రకటించారు. ఎస్సీ, ఎస్టీలకు మరో రూ.50 వేలు కలిపి మొత్తంగా రూ.2 లక్షలుగా ప్రభుత్వా సాయాన్ని ప్రకటించారు. దీంతో పలువురు దరఖాస్తు చేసుకోగా వీరిలో ఎంపిక చేసిన వారు ఇళ్ల నిర్మాణం చేపట్టారు. అప్పట్లో ఉన్న నిర్మాణ సామగ్రి, కూలి ధరల ప్రకారం ఒక్కో ఇంటికి రూ.7 లక్షలకుపైగా ఖర్చయింది. మరికొన్ని సదుపాయాలతో నిర్మించుకుంటే రూ.10-12 లక్షల వరకు లబ్ధిదార్లకు ఖర్చయింది. పునాదులు అయిపోయాక ఒకసారి, లెంటల్ లెవల్ పూర్తయ్యాక ఒకసారి, శ్లాబ్ పూర్తయ్యాక మరోసారి చొప్పున ప్రభుత్వం తనవంతు ప్రోత్సాహకాన్ని బిల్లులుగా మంజూరు చేసింది. ఈ క్రమంలో మండలంలో 672 మందికి చివరి బిల్లు మంజూరు కాలేదు. ఒక్కొక్కరికి రూ.25 వేలు చొప్పున మండల వ్యాప్తంగా ఈ మొత్తం రూ.కోటి 16 లక్షల 64 వేల వరకూ ఉంది. ఈ బిల్లు మంజూరైతే ప్లాస్టింగ్, ఇతర పనులు పూర్తి చేసుకోవచ్చని భావించిన లబ్ధిదార్లు అప్పట్లో కార్యాలయాల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయింది. దీంతో అప్పు పుట్టిన వారు, స్తోమతున్నవారు చివరి దశ పనులనూ పూర్తి చేసుకుని గృహ ప్రవేశాలు చేయగా, ఆ

▶ 2లో

తెనాలి మండలం పెదరావూరు క్రీస్తు దేవాలయంలో , దుగ్గిరాలలో ప్రార్థనలు చేస్తున్న మహిళలు, పాస్టర్

వార్తలు లోపలి పేజీల్లో

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

గ్రూప్-1 మెయిన్‌కు 1:100 చొప్పున ఎంపిక చేయాలి

ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు వినతి

పే 8 -

డీలర్‌షిప్ కోసం డీలింగ్

(మొదటి పేజీ తరువాయి)

ఎంపిక చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేశారు. తెనాలి రెవెన్యూ డివిజన్ పరిధిలో కాకుమాను, పొన్నూరు, తెనాలి, చేబ్రోలు, దుగ్గిరాల, కొల్లిపర, మంగళగిరి, తాడేపల్లి మండలాల్లో ఈ పోస్టులకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. పాత రేషన్ దుకాణాల్లో 81 పోస్టులు, కొత్తగా పునర్ వ్యవస్థీకరణలో 71 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చారు. గుంటూరు రూరల్ మండలం, నగరంలోని తూర్పు నియోజకవర్గం పరిధిలో మరో 66 పోస్టులకు గుంటూరు ఆర్‌డివో కె.శ్రీనివాసరావు నోటిఫికేషన్ జారీ చేశారు. ఇంకా 114 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేయాల్సి ఉంది.గుంటూరు నగరంలో 800 కార్డుల కంటే ఎక్కువ కార్డులున్న రేషన్ డిపోలను విభజించారు. 700 నుంచి 800 మధ్యలో ఎన్నిఉన్నా ఈ డిపోలను విభజించలేదని, ఈ విభజన ప్రక్రియ అంతా అస్తవ్యస్తంగా ఉందని రేషన్ డీలర్ల అసోసియేషన్ నాయకులు అంటున్నారు. మొత్తం ఒక డివిజన్ పరిధిలో ఉన్న డీలర్లకు ఉన్న కార్డులను కలిపి అందరికి సమానంగా వచ్చేలా చూడకుండా విభజన ప్రక్రియను అస్తవ్యస్తంగా చేశారని అంటున్నారు.

కొత్తగా డీలర్లుగా ఎంపిక కావాలనుకునే వారు అధికారపార్టీ నాయకుల చుట్టూ తిరుగుతున్నారు. ఒక్కో డిపోకి రూ.2 నుంచి రూ.4 లక్షలు చెల్లించేందుకు కూడా కొంత మంది ఔత్సాహికులు, ఇప్పటికే డీలర్లు పనిచేస్తున్న వారు కూడా తమ బంధువులకు ఇప్పించుకునేందుకు అధికార పార్టీ నాయకుల చుట్టూ ప్రదక్షిణలు చేసుమ్తున్నారు. డీలర్ల భర్తీకి రాత పరీక్ష, ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్టు తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా తన నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. పంపిణీ అధికారం లేకుండా కేవలం డిపోలకు నోటిఫికేషన్ జారీ ప్రక్రియ చేపట్టడం వెనుక రాజకీయంగా తమ మనుషులకు డీలరు పోస్టులు ఇప్పించుకునేందుకు అధికార పార్టీ నాయకులు ప్రయత్నిస్తున్నారని, ఈ అంశంపై తాము హైకోర్టులో కేసు వేయనున్నట్టు అసోసియేషన్ నాయకులు తెలిపారు.

ఇప్పటికీ నిరీక్షణే!

(మొదటి పేజీ తరువాయి)

అవకాశం లేనివారు, అప్పటికే తలకు మించిన అప్పులు చేసిన వారు ఇక తమ వల్ల కాదని, ఇంటి పనులు పూర్తయినంత వరకు సరిపెట్టి అదే ఇళ్లల్లో నివాసం ఉండడం ప్రారంభించారు.

అనంతరం వచ్చిన వైసిసి ప్రభుత్వమైనా బిల్లులను మంజూరు చేస్తుందని ఆశించినా ఫలితం లేకపోయింది. ఈ క్రమంలో తాజాగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వీరికి బిల్లుల మంజూరు చేస్తామని ప్రకటించింది. ఈ మేరకు బిల్లుల రావాల్సిన వారెవరో సర్వే చేపట్టాలని గృహ నిర్మాణ శాఖను ఆదేశించింది. దీంతో మండలంలోని పలు గ్రామాల్లో సర్వే చేపట్టిన ఆ శాఖ సిబ్బంది 672 మంది ఇళ్ల నిర్మాణం పూర్తి చేసిన లబ్ధిదార్లకు బిల్లులు రావాల్సి ఉందని గుర్తించారు. గ్రామాల వారీగా ఈదులపాలెం – 9, యనమాదల – 76, తిక్కిరెడ్డిపాలెం – 27, కోయవారిపాలెం – 14, కొండేపాడు – 16, ప్రత్తిపాడు – 182, నిమ్మగడ్డవారిపాలెం – 3, తుమ్మలపాలెం –31, నడింపాలెం – 78, గొట్టిపాడు – 114, గనికపూడి – 29, మల్లాయ్యపాలెం – 28, కొత్తమల్లాయ్యపాలెం – 3, వంగిపురం – 53, మేడావారిపాలెం –9 చొప్పున లబ్ధిదార్లు ఇళ్ల నిర్మాణం చేసి బిల్లులు పొందాల్సి ఉందని నిర్ధారించారు. ఈ మేరకు నివేదికను ప్రభుత్వానికి నెలకిందటే పంపించారు. ప్రభుత్వం బిల్లు నగదును ఎప్పుడు జమ చేస్తుందా? అని లబ్ధిదార్లు నిరీక్షిస్తున్నారు.

నిర్మాణం పూర్తయి ఇళ్ల వివరాలు సేకరిస్తున్న సిబ్బంది

పత్తి పొలంలో లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేయిస్తున్నప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అమలకుమారి

ప్రకృతితో ప్రయత్నం..!

ప్రజాశక్తి–పల్నాడు జిల్లా

ప్రకృతి వ్యవసాయ విధానం ద్వారా సాగు చేస్తున్న భూమి ఆరోగ్యం మెరుగు పడుతుందని, తద్వారా ఆరోగ్యకరమైన దిగుబడులు సాధించవచ్చని ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్ట్ జిల్లా మేనేజర్ కె.అమల కుమారి అన్నారు. రసాయనిక ఎరువులు, పురుగు మందులు వినియోగించి సాగు చేసిన ఆహార ఉత్పత్తులు విషతుల్యంగా మారుతున్నాయని, దీంతో సేంద్రియ విధానంలో సాగు చేసిన ఆహార ఉత్పత్తులపై ప్రజలు మక్కువ చూపుతున్నారని, ఈ నేపథ్యంలో ప్రకతి పంట సాగును రైతులు ఇష్ట పడుతున్నారని చెప్పారు. మరోవైపు సాధారణ సాగు పద్ధతిలో పెద్దగా ఆదాయం రాని వారుసైతం ప్రకృతి వ్యవసాయంలో ప్రయత్నాలు చేస్తున్నారు.

రైతులకు రైతు సాధికారిక సంస్థ చేయూత

ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు రైతు సాధికారిక సంస్థ చేయూతనిస్తుంది. సంస్థ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా వ్యాప్తంగా కంది, పత్తి, వరి, మిరప, శనగ, నిమ్మ, బత్తాయి తదితర ఉద్యాన పంటలు కూరగాయలు, ఆకు కూరలు సాగు చేస్తున్నారు. పల్నాడు జిల్లాలో 39113 మంది రైతులు 42312.21 ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారు. 40 శాతం రాయితీపై కూరగాయలు, వాణిజ్య పంటలకు సంబంధించి విత్తనాలు అందిస్తూ సాగు విధానంలో తగు సూచనలు, సలహాలు ఇవ్వడం ద్వారా ఆయా గ్రామాలలో సేంద్రియ విధానంలో సహజ సిద్ధమైన పంటలను పండిస్తున్నారు. వరి, ఉద్యాన పంటలు, కూరగాయలు, ఆకు కూరలు సాగు చేసి రైతులు ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో పెరట్లో కూరగాయల సాగుకు ప్రకృతి వ్యవసాయ విభాగం ప్రోత్సహిస్తున్నారు. గ్రేడు పద్ధతిలో వరిచేల గట్లపై కాయగూరలు, వాణిజ్య పంటలు పండిస్తున్నారు. ఏటీఎం గ్రేడు పద్ధతిలో 20 సెంట్ల స్థలంలో 18 నుంచి 31 రకాల కూరగాయలు, వాణిజ్య పంటలు పండిస్తున్నారు. సేంద్రీయ విధానంలో సాగు చేసిన కూరగాయల విత్తనాలు సేకరించి వంగ, బెండ, టమాటా, మిరప, కాకర, ఆనప, బీర, గోరు చిక్కుడు, తోట, కూర, మెంతు కూర, పాలకూర, గోంగూర, బచ్చలి, సాగు చేసి ఆరోగ్యకరమైన పంటలు పండిస్తున్నారు. దేశవాళీ ఆవు నుంచి సేకరించిన పేడ, మూత్రం, బెల్లం, శెనగపిండి, పుట్టమన్ను, నీరు వినియోగించి తయారు చేసిన జీవామృతాన్ని పెరట్లో సాగు చేస్తున్న ఆకు కూరలు, కాయగూరలకు ఎరువుగా వినియోగిస్తున్నారు. రసం పీల్చే పురుగులు, ఇతర చిన్న పురుగుల నివారణకు నీమాస్త్రం పిచికారీ చేస్తున్నారు. ఆవు పేడ, ఆవు మూత్రం వేపాక రసంతో నిమాస్త్రం తయారు చేసుకుని తెగులు నివారిస్తున్నారు.

తక్కువ పెట్టుబడితో నాణ్యమైన ఉత్పత్తులు

మహిళా రైతు, ఎస్.అమూల్య, పెదకూరపాడు.

పెట్టుబడి, ఎరువులు,పురుగు మందులు లేని వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాను. కొద్దిపాటి పొలంతో పాటు మరికొంత కౌలుకు తీసుకొని సేంద్రీయ పద్ధతిలో పత్తి, కంది, ఆకు కూరలు, కూరగాయలు చేస్తున్నాను. సేంద్రియ పద్ధతిలో అంతర పంటలు సాగు చేస్తున్నాను. జీవామృతం తయారు చేసుకొని కాయగూరల పంటలకు ఎరువుగా వాడుతున్నాను. మొక్కలు ఏపుగా పెరిగి దిగుబడి బాగా వస్తుంది. తెగుళ్ల బెడద కూడా లేదు. సాగు విస్తీర్ణం పెంచేందుకు సన్నాహాలు చేస్తున్నా.

మద్దతు ధర ద్వారా ప్రోత్సాహం

డిపిఎం కె.అమల కుమారి

సేంద్రియ సాగు విధానంతో ప్రకృతి పంటలను ప్రోత్సహిస్తున్నాం. 40 శాతం రాయితీపై అన్ని రకాల వాణిజ్య, కూరగాయల పంటలకు సంబంధించి విత్తనాలు సరఫరా చేస్తున్నాం. పల్నాడు జిల్లాలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించడమే కాక సేంద్రీయ ఎరువుల తయారీ, సాగు విధానంలో సూచనలు, సలహాలు ఇస్తున్నాం. ఈ తరహా వ్యవసాయ సాగు విస్తీర్ణం పెంచేందుకు కృషి చేస్తున్నాం. ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఆయా ఉత్పత్తులు అమ్ముకునేందుకు అవకాశం కల్పించాం. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్ ధర కంటే 15 శాతం అదనంగా ధర దక్కుతుండడంతో ఎక్కువ మంది రైతులు ప్రకృతి వ్యవసాయ పంటలు సాగు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు.

సూరత్‌తో సూయెజ్ నీటి శుద్ధితో ఆదాయం

ప్రజాశక్తి – విజయవాడ

సూరత్ నగరంలో సూయెజ్ నీటిని తాగునీటి స్థాయికి శుద్ధి చేయడం అభినందనీయమని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. గత కొద్ది రోజులుగా దేశంలోని వివిధ రాష్ట్రాలు పర్యటించి అక్కడి నగరాల పారిశుధ్య నిర్వహణకు అధికారులు ఎలాంటి విధానాలు అమలు చేస్తున్నారు అనే విషయాలు తెలుసుకోవడానికి కొమ్మారెడ్డి పట్టాభిరామ్, ఆయన సభ్యుల బృందం వరుస పర్యటనలు చేస్తూ అధ్యయనం చేస్తున్న సంగతి తెలిసిందే.. దీనిలో భాగంగా కొమ్మారెడ్డి గుజరాత్ నగరంలోని సూరత్ మహానగరంలో పర్యటించారు. అక్కడ పారిశుధ్య నిర్వహణకు అవలంభిస్తున్న విధి విధానాలను పరిశీలించారు. ఒకప్పుడు పారిశుధ్య లేమితో మురికి కూపంలా ఉండటమే కాకుండా 'ప్లేగు' వ్యాధి కూడా విస్తరించిన సూరత్ మహానగరం ఇప్పుడు పరిశుభ్రతలో దేశంలోనే ఒక అగ్రగామి నగరంగా రూపాంతరం చెందిందన్నారు. ఘన వ్యర్థాల నిర్వహణతోపాటు ద్రవ వ్యర్థాల నిర్వహణ కూడా అద్భుతంగా చేస్తున్నారని తెలిపారు. దాదాపుగా 2,285 కిలోమీటర్ల సూయెజ్ పైప్‌లైన్ నెట్వర్క్‌ను ఏర్పాటు చేసుకుని 11 ఎస్టిపిల ద్వారా నగరంలో నుంచి వస్తున్నటువంటి దాదాపు 1076 ఎఎల్‌డి డ్రెయినేజ్ వాటర్ మొత్తాన్ని ట్రీట్ చేస్తున్నారని, దానిని మరలా రెండవ సారి టెరిషరీ ట్రీట్మెంట్ కూడా చేసి సూయేజ్ నీటిని తాగునీటి స్థాయికి మారుస్తున్నారని పట్టభిరామ్ తెలిపారు. అలా నగరంలో నుంచి వస్తున్న డ్రెయినేజీ వాటర్ లో దాదాపు 30 శాతం అనగా 370 ఎంఎల్‌డి వాటర్‌ను చుట్టు పక్కల ఉన్న టెక్స్ టైల్ పార్క్ కి,పరిశ్రమలకి సరఫరా చేస్తున్నారని తెలిపారు. శుద్ధి చేసిన నీటిని పరిశ్రమలకు కూడా సరఫరా చేసి ఇప్పటివరకూ సూరత్ మునిసిపల్ కార్పొరేషన్ రూ.600 కోట్లు ఆర్జించి ఈ విధానాన్ని ఆదాయ వనరుగా కూడా మార్చుకుందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో జనసాంద్రత ఎక్కువ కలిగిన తిరుపతి, రాజమండ్రి, విశాఖ, విజయవాడ, నెల్లూరు, కర్నూలు లాంటి అనేక నగరాల్లో పెద్దఎత్తున డ్రెయినేజీ ద్వారా వస్తున్న మురుగునీటిని అక్కడ ఉన్న ఎస్టిపీలను ఆధునీకరించి సూయేజ్ వాటర్‌ను డ్రింకింగ్ వాటర్ స్థాయికి మార్చి పరిశ్రమలకు తదితర అవసరాల వినియోగానికి స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ కషి చేస్తుందని తెలిపారు. త్వరలోనే ఆ దిశగా ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తుందని స్వచ్ఛాంధ్రా కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ స్పష్టం చేశారు.

దుర్గగుడి పరిసరాల్లో కమిషనర్ పర్యటన

ప్రజాశక్తి–విజయవాడ

భవాని దీక్షల విరమణ చివరి రోజు రద్దీ కారణంగా వారి విరమణ వస్త్రాల తొలగింపు పనులు వేగవంతం చేసి, శానిటేషన్ ఇబ్బంది లేకుండా సంబందిత అధికారులు చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. భవాని దీక్ష విరమణ ఏర్పాట్లను కష్ణవేణి ఘాట్, సీతమ్మ పాదాలు, హెూల్డింగ్ ఏరియా, వినాయకుని గుడి, కెనాల్ రోడ్, దుర్గా ఘాట్, మోడల్ గెస్ట్ హౌస్ ప్రాంతాలను పరిశీలించారు. భవాని దీక్ష విరమణకు వచ్చిన భక్తులందరూ ఎక్కువ శాతంతో ఉండటంతో రాత్రి వేళలో విఎంసి సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ చేస్తున్న పనిని వేగవంతంగా చేసి భక్తులందరికీ ఎటువంటి లోపం లేకుండా చేయాలన్నారు. భవాని దీక్ష విరమణ లో భక్తులు తీసే దుస్తులను ఎప్పటికప్పుడు కన్వేయర్ బెల్ట్ ద్వారా తీసివేయాలని, అవసరమైతే కన్వర్ బెల్ట్ ద్వారా తీసిన దుస్తులను వేసే ట్రక్కులను పెంచమని అధికారులను ఆదేశించారు.భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటం వల్ల త్రాగునీటి సరఫరా లో ఎటువంటి అంతరాయం లేకుండా, భక్తుల రద్దీగా ఉండటం వల్ల త్రాగునీటిని స్టాక్ పాయింట్ నుండి వాటర్ పాయింట్ వరకు రవాణా చేసేటప్పుడు ఇంకొంచెం సమయం పడుతుంది కాబట్టి ముందుగానే అప్రమత్తంగా ఉంటూ ఆ రవాణా సమయం ఎంత పడుతుందో దానికి అనుగుణంగా ప్రణాళికను సిద్ధం చేసుకుని త్రాగునీటి ప్యాకెట్లను, బాటిల్లను ఏర్పాటు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.దుర్గా ఘాట్ వద్ద గల మోడల్ గెస్ట్ హౌస్ లో ఉన్న కంట్రోల్ రూమ్ లో ఉండే సీసీ కెమెరాలు మరియు డ్రోన్ కెమెరా ద్వారా జరుగుతున్న పనిని, అధికారులను, సిబ్బందిని పరిరక్షించి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.

జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో

ఎపి క్రీడాకారుల ప్రతిభ

శాప్ చైర్మన్ రవినాయుడు అభినందనలు

ప్రజాశక్తి-విజయవాడ

ఈ నెల 20 నుంచి 24వ తేదీ వరకూ జమ్మూలో జరిగిన 37వ జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. సబ్-జూనియర్స్ విభాగంలో ద్వితీయ, తతీయ స్థానాలను ఆంధ్రప్రదేశ్ కైవసం చేసుకుంది. రెండవ స్థానంలో బాలికల జట్టు, మూడవ స్థానంలో బాలుర జట్టు విజయం సాధించడం పట్ల శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు గారు అభినందనలు తెలియజేశారు. జాతీయస్థాయి పోటీల్లో సత్తా చాటి రాష్ట్ర ఖ్యాతిని పెంచడం సంతోషదాయకమని

హర్షించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి, శాప్ నుంచి పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.

పోలీసులు అరెస్టు చేసిన జూదరులు

పశ్చిమ బైపాస్‌ను పరిశీలించిన సిపి

ప్రజాశక్తి - విజయవాడ

బైపాస్ రోడ్డును పరిశీలిస్తున్న సిపి, తదితరులు

గొల్లపూడి నుండి చిన్న అవుటపల్లి వరకు నిర్మాణంలో ఉన్న పశ్చిమ బైపాస్ రోడ్డును ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు బుధవారం పరిశీలించారు. భవానీ దీక్ష విరమణ సందర్భంగా విజయవాడ నగరంలో ట్రాఫిక్ రద్దీ విపరీతంగా పెరిగింది. ఈ నేపథ్యంలో గొల్లపూడి మైలురాయి సెంటర్ వద్ద నుండి ఇన్నర్‌రింగ్ రోడ్డు మీదగా ట్రాఫిక్‌ను మళ్ళించారు. ఈ క్రమంలో రామవరప్పాడు రింగ్ సెంటర్ ప్రాంతంలో విపరీతంగా రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో విజయవాడలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు తాత్కాలికంగా వాహనాలను విజయవాడలోనికి రాకుండా గొల్లపూడి నుండి పశ్చిమ బైపాస్ మీదుగా మళ్లించారు. పశ్చిమ బైపాస్ రోడ్డు ఇంకా మరమ్మతుల్లో ఉన్న నేపథ్యంలో వాహన దారులు ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉండాలని తగిన సూచనలతో ఉన్న బోర్డులను ఏర్పాటు చేసి వాహనాదరులను మళ్లించారు. రానున్న నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగల నేపథ్యంలో నగరంలో మరింత వాహన రద్దీ పెరిగే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో నగరంలో ట్రాఫిక్‌ను తగ్గించడానికి పశ్చిమ బైపాస్‌ను ఉపయోగించాలని ఆలోచనతో పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖరబాబు, ట్రాఫిక్ ఏడి.సి.పి ఎ.వి.ఎల్. ప్రసన్న కుమార్, ట్రైనీ ఐపిఎస్ వి.మనీషా, గన్నవరం ఇన్స్పెక్టర్ శివ ప్రసాద్, మేఘా కన్స్ట్రక్షన్ లైజన్ ఆఫీసర్ మురళీతో కలిసి చిన్న అవుటపల్లి నుండి గొల్లపూడి వరకు గల పశ్చిమ బైపాస్ రోడ్డును పరిశీలించారు. పెండింగ్ ఉన్న పశ్చిమ బైపాస్ పనుల గురించి విచారించి పోలీస్ తరుపున ఏమైనా చేయాల్సిన సహాయం అందిస్తామని సిపి తెలిపారు. ఈ బైపాస్ రోడ్డు పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

13 మంది జూదరులు అరెస్టు

రూ.7.57 లక్షలు స్వాధీనం

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

పేకాట స్థావరంపై దాడి చేసి 13మంది జూదరలను సత్తెనపల్లి రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. వీరి వద్ద నుండి 7.57 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ల జగనన్న కాలనీ లో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు సత్తెనపల్లి పట్టణ సిఐ బి.బ్రహ్మయ్య ఆధ్వర్యంలో రూరల్ ఎస్ఐ అమిరుద్దీన్ సిబ్బందితో పేకాట శిబిరం పై బుధవారం దాడి చేశారు. సత్తెనపల్లి పట్టణం, మండలం ,క్రోసూరు, ప్రాంతాలకు చెందిన పేకాట రాయుళ్లు ను అరెస్టు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైలు కింద పడి వృద్ధుడు మృతి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు రైల్వే స్టేషన్ సమీపంలో ని బ్రాడీపేట 4/14 దగ్గర ప్రమాదవశాత్తు ట్రైన్ లోంచి జారి కిందపడి సుమారుగా 60 సంవత్సరాల వ్యక్తి మతి చెందిన ఘటన బుధవారం జరిగింది. మతిచెందిన వ్యక్తి వైట్ షర్టు గళ్ల లుంగి ధరించి ఉన్నాడు. ఇతని వద్ద కంభం నుంచి గుంటూరు ప్రయాణించే రైల్వే టికెట్ మాత్రమే ఉందని రైల్వే పోలీస్ పోలీసులును తెలియజేశారు ఇతను వివరాలు తెలిసినచో గుంటూరు రైల్వే పోలీసులను అధికారులు కోరారు. ఫోన్ నెంబర్ 9440790522కి సమాచారం ఇవ్వాలని కోరారు.

కుంచనపల్లిలో క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎం టి ఎం సి పరిధిలోని వివిధ గ్రామాలలో క్రైస్తవులు ఘనంగా క్రిస్మస్ వేడుకలను జరుపుకున్నారు. ప్రత్యేకించి కుంచనపల్లి గ్రామంలో ఆంధ్ర ఇవాంజెలికల్ లూథరన్ చర్చి లో కన్నుల పండుగగా బుధవారం రాత్రి క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. లూధరన్ చర్చి వివిధ రకాల విద్యుత్ కాంతులతో, జెడాలతో, క్రైస్తవ గీతాలతో ప్రత్యేక ఆకర్షణగా దర్శనమిచ్చింది. గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు క్రిస్మస్ ప్రార్థనలలో పాల్గొని, క్రిస్మస్ పర్వదినాన పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ప్రధానంగా క్రైస్తవులు జరుపుకునే క్రిస్మస్ పండుగను గ్రామంలోని అన్ని మతాలవారు కూడా క్రిస్మస్ వేడుకలలో పాల్గొనటం గ్రామంలో విశేషం. ఉదయం నుండి క్రైస్తవ సోదర సోదరీ మణులు క్రైస్తవ గీతాలను ఆలపిస్తూ, ఉత్సాహపూర్తిగా పండుగను జరుపు కున్నారు. ఈ వేడుకలలో ఆంధ్ర ఇవాంజెలికల్ లోదర్ అండ్ చర్చ్ పాస్టర్ రెవరెండ్ డక్కుమాల రూబెన్, సంఘ పెద్దలు బిరుదు గడ్డ లోకయ్య, నల్లపు డేవిడ్, నల్లపు రాంబాబు, బిరుదు గడ్డ సుదర్శన్, నల్లపు దావీదు, కోలాంటి మహేష్, సంఘ మహిళలు, యువతీ, యువకులు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం కేసు

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని సత్యనారాయణపురం గ్రామానికి చెందిన వర్రా రమణారెడ్డి (52) కనిపించడం లేదంటూ భార్య వర్రా సంపూర్ణమ్మ స్థానిక పోలీస్ స్టేషన్లో బుధవారం ఫిర్యాదు చేసింది. బాధితురాలి వివరాలు ప్రకారం ఈనెల 23వ తేదీన వర్రా రమణారెడ్డి ఇంటి నుండి రోడ్డు వద్దకు వెళ్లి తిరిగి రాలేదన్నారు. రెండు నెలల క్రితం మూర్ఛ వ్యాధి బారిన పడటంతో మతిస్థిమితం లేని లక్షణాలు కనిపించాయన్నారు. ఇంటి వద్ద ఉంటూ మందులు వాడుతున్నారని, రోడ్డు వద్దకు వెళ్లిన వ్యక్తి తిరిగి రాకపోవడంతో రోడ్డు వద్ద ఉన్న చిల్లర దుకాణం నిర్వాహకుడిని ఆరా తీయగా ఆటో ఎక్కి వినుకొండ వైపు వెళ్లినట్లు తెలిపారన్నారు. ఈ క్రమంలో గత మూడు రోజులుగా చుట్టుపక్కల ప్రాంతాలలో, బంధువుల ఇళ్లలో ఆచూకీ కోసం గాలించినప్పటికీ ఎటువంటి సమాచారం లభించకపోవడంతో పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించినట్లు బంధువులు తెలిపారు.

IN THE COURT OF THE M.A.C.T-CUM - XXVII ADDL. CHIEF JUDGE CITY CIVIL COURT : AT: SECUNDERABAD

O.P.No. 236 of 2020

Between :

G. Damodar Reddy ...Petitioner

AND

Suda Sivaiah & others ...Respondents

To.

1. Suda Sivaiah S/o Basavaiah, Aged about: Major, Occ: rider of the Motor Cycle Br.No. AP-07-BT-5425, R/o. H.No 6 th Ward, Vidyanagar, Nidubrolu, Ponnuru, Guntur, AP -522124.
2. Sai Naga Poojith, s/o Suda Sivaiah Aged about: Major, Occ: Owner Motor Cycle Br.No. AP-07-BT-5425, R/o.H.No: 1-2-24/A, 1 ST Line, Bhava Nagar Colony, Ponnur , Guntur, AP-522124.

NOTICE

Please take notice that in the above matter the Petitioner had filed case against you (Respondent No.1 and Respondent No.2) for compensation, and the same is posted for your appearance on 6-01-2025.

You are advised to appear on 06-01-2025 at 10.30 a.m. before the said court either in person or through an Advocate failing which, the case will be decided ex party.

(BY THE ORDER OF THE COURT)

E.BALA KRISHNA
V. SHANTHI
M.SATHISH KUMAR,
K.PRASHANTHI
Advocates
H. No.5-12-186-/8,
Mangapuram, H.B. Colony,
Moula Ali, Hyderabad-40
M.No.9849124065
Counsel for Petitioner

చినుకు పడితే చిత్తడే

రోడ్డుకు మరమ్మతులు చేయాలని ప్రజలు వినతి

ప్రజాశక్తి ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండల పరిధి లోని నడింపాలెం పంచాయతీ రెండవ వార్డులో రోడ్డు అధ్వానంగా తయారైంది. గతంలో పలు మార్లు అధికారులకు విన్నవించిన అధికారులు వచ్చి చూసి వెళ్ళ న్నారే తప్ప రోడ్డు మరమ్మతులు చేసిన పాపాన పోలేదు. ఇప్పుడు వర్షం పడితే ఆ రోడ్డు బురదగా మారి నడక మార్గానికి కూడా ఇబ్బందిగా ఏర్పడింది. బుధ వారం పండగ అవడంతో చర్చికి వెళ్లే ప్రజలు ఆ బురద మార్గానే చర్చికి వెళ్ళాల్సిన పరిస్థితి దాపురించిందని అని ప్రజలు వాపోతున్నారు. ఇంటి పన్నులు కడుతున్న సౌకర్యాలు కల్పించడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుకుంటున్నారు.

శిరిగిరిపాడులో ఆటో దగ్ధం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

పూర్తిగా కాలిపోయిన ఆటో

వెల్దుర్తి మండల పరిధిలోని శి రిగిరిపాడు గ్రామంలో అనుమానాస్పద రీతిలో ఆటో దగ్ధమైన సంఘటన జరిగింది. గ్రామానికి చెందిన పెద్దారపు గంగాధర కు చెందిన ఆటో దగ్ధమైంది. ఈ సంఘటనకు కారణం ఎవరో తెలియడం లేదు. ఈ ఆటో 5 నెలలుగా వినియోగంలో లేనట్లు తెలుస్తోంది. ఈ విషయమై ఎస్సై సమందర్ వలిని వివరణ కోరగా జరిగిన సంఘటనపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ సీనియర్ (సీనియర్ డివిజన్) సివిల్ జడ్జి వారి కోర్టులో ..

H.M.O.P 73/2023

పిడికిటి కృష్ణ కుమారి ....పిటిషనర్

ఎదిరి

పిడికిటి గోపాల్ .... రెస్పాండెంట్

To,

పిడికిటి గోపాల్ S/o రామకృష్ణ వరప్రసాద్, హిందువు వయసు 45 ఏళ్ళు, వెంకటేశ్వర స్వామి గుడి వెనుక, అన్నపూర్ణ నగర్, గోరంట్ల, గుంటూరు (పోస్ట్) గుంటూరు మండలం, గుంటూరు జెసిజెసి.

పై నెంబరు O.P లో పిటిషనర్ ది.16-06-2005న రెస్పాండెంట్ తో జరిగిన వివాహమును రద్దు పరచమని (విడాకులు కావలెనని) కోరుతూ పిటీషనర్ ఈ నెంబరు పిటిషన్ దాఖలు చేసినందున మీకు నోటీసులు ఎన్ని పర్యాయములు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారని, ఇందలి పిటిషనర్ మీకు నోటీసులు పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయమని పిటిషన్ దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు మీ నోటీసు నిమిత్తం ది.21-01-2025న ఉదయం 10:30కు పైకోర్టు వారి ఎదుట స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.

ఇట్లు.
రాయపూడి ఆనందరావు,
పిటిషనర్ తరపు న్యాయవాది,
చిలకలూరిపేట.

పట్టాభూమిలో పనులు అడ్డుకున్నారు

భూయజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

పట్టా భూమిలో పనులు చేసుకోకుండా గ్రామం లోని వారు అడ్డుపడుతున్నారని భూ యజమాని ఫిర్యాదు మేరకు ప్రత్తిపాడు పొలిస్టేషన్ కేసు నమోదయ్యింది. ఎస్ ఐ నాగేంద్ర తెలిపిన వివరాల ప్రకారం ప్రత్తిపాడు మండలం ఈదుల పాలెం గ్రామంలో సర్వే నెంబర్ 16 లో 7.40 ఎకరాల భూమి యర్రం శెట్టి రవి, అమెరికా శర్మ కి ఉంది. అయితే గతంలో వివాదాల కారణంగా వారిద్దరూ ఆ భూమి విషయం లో కోర్టు ను ఆశ్రయించారు. ఆ తర్వాత కోర్టులో రాజీ పడి ఆ భూమి యర్రం శెట్టి రవి కి 3.46 ఎకరాల, అమెరికా శర్మ కు 3.93 పంచుకున్నారు. అదే తీర్పు కాపీలను కూడా కోర్టు కు సమర్పించుకున్నారు. ఈక్రమంలో ఎర్రం శెట్టి రవి తన భూమిలో ఈ నెల 18 న బుల్‌డోజర్ల ద్వారా చెట్లను తొలగించి కంకరతో భూమి చదును చేస్తుండగా ఈదుల పాలెం లోని అంబేద్కర్ యువకుల పేరుతో వెలిపటి అడియల లుర్ధు రాజు, జొన్నల గడ్డ బాలకృష్ణ, అడియాల సాగర్, వడ్డే బాలకృష్ణ, జొన్నాల గడ్డ చెంచు, వాడపల్లి చిన్న అంకయ్య మరో 30 మంది భూమి లోకి చొరబడి ఎర్రంశెట్టి రవిని బెదిరించారని తెలిపారు. భూమి తమ సొంతమని, సర్వే నంబర్‌కూడా ఉందని చెప్పినప్పటికీ యువకులు ఘర్షణకు దిగారని తెలిపారు. యార్రం శెట్టి రవి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ నాగేంద్ర తెలిపారు.

గోలుసు చోరీపై కేసు నమోదు

ప్రజాశక్తి-ఈపూరు

బంగారు నానుతాడు చోరీ కేసులో ఈపూరు గ్రామానికి చెందిన కేబుల్ ఆపరేటర్ ఇర్రి సాయిరాంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం ఉమామహేశ్వరరావు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన వృద్ధురాలు గుంటకల పేరమ్మ ఇంటిలో టీవీ ప్రసారాలు రావడం లేదంటూ కేబుల్ ఆపరేటర్ ఇర్రీ సాయిరాంకు తెలియజేయగా మంగళవారం మధ్యాహ్న సమయంలో సాయిరాం పేరమ్మ ఇంటికి వచ్చి టీవీ కేబుల్ ప్రసారాలను పునరుద్ధరించాడు. అనంతరం ఒంటరిగా ఉన్న పేరమ్మను మంచంపై బలవంతంగా తోసేసి ఆమె మెడలోని మూడు సవర్ల బంగారు నానుతాడును చోరీ చేసి అక్కడి నుండి పరారైనట్లు ఎస్సై తెలిపారు. బాధితురాలు పేరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

వరుస ముసుర్లతో రైతు కుదేలు

- తుపాను దాడికి దెబ్బతింటున్న పంటలు
- పైర్లను చుట్టుముడుతున్న తెగుళ్లు
- నివారణ కోసం రూ.వేలకువేలు ఖర్చు
- మొత్తంగా ఎకరాకు రూ.10 వేల వరకూ నష్టం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

వరుస తుపాన్లతో రైతులు బెంబేలెత్తుతున్నారు. తుపాన్ల ధాటికి ఇప్పటికే పంటల దిగుబడులు దెబ్బతినగా మరికొంత నాణ్యత తగ్గిందని రైతులు వాపోతున్నారు. తుపాను వచ్చిన ప్రతిసారీ పొలాల్లో నీరు నిలిచి వారం పాటు పొలాల్లోకి వెళ్లడానికి వీలుండడం లేదు. నీటిని బయటకు పంపుకోడానికి రైతులు అదనంగా ఖర్చు చేస్తున్నారు. మండలంలోని మురికిపూడి, కావూరు, బొప్పూడి, మానుకొండవారిపాలెం, పసుమర్తి, వేలూరు తదితర గ్రామాల్లో ఈ పరిస్థితి అధికంగా ఉంది.

మండలంలో ఈ ఏడాది 2300 ఎకరాల్లో పత్తి, 2300 ఎకరాల్లో మిర్చి, 2400 ఎకరాల్లో శనగ, 3 వేల ఎకరాల్లో పొగాకు సాగవుతున్నాయి. తుపాన్ల కారణంగా ఆయా పొలాల్లో కలురపు పెరగడం, పైరుకు వేరుకుళ్లు, ఆకు తెగుళ్ల ఆశించడం, దోమ, పురుగుల ఉధృతి పెరగడంతో నివారణకు రైతులు అధిక ఖర్చుతో మందులు పిచికారీ చేస్తున్నారు. సాధారణంగా పత్తికి ఐదారు సార్లు మందులు పిచికారి చేసేవారు తుపాన్ల నేపథ్యంలో ఎనిమిదిసార్లు వరకూ పిచికారీ చేయాల్సి వచ్చింది. ఇతర పంటల్లో రెండు నుండి 4 తడవలు అదనంగా మందులేశారు. ఇందుకుగాను ఎకరాకు రూ.2500 వరకూ ఖర్చు చేశారు. అయినా పంటలు దిగుబడి, నాణ్యత తగ్గి రైతుల ఆదాయాన్ని రూ.7 వేల వరకూ దెబ్బతీసింది. మొత్తంగా ఒక్కో ఎకరాలకు సుమారు రూ.10 వేలకుపైగా రైతులు నష్టపోయారు.

తాజా తుపాను ప్రభావంతో రెండ్రోజులగా వానలు వస్తున్నాయి. దీనివల్ల చివరి కోతదశలో ఉన్న పత్తి రంగు మారే ప్రమాదం ఏర్పడింది. ప్రస్తుతం పొలంలో ఉన్న క్వింటాళ్, అరక్వింటాళ్ పత్తిని తీయిస్తే దాని అమ్మకం వల్ల వచ్చే డబ్బు కూలీలకూ సరిపడదని కొంతమంది పంటను వదిలేసుకుంటున్నారు. ఆకు కొట్టే దశలో ఉన్న పొగాకు సైతం ఈ వానలకు జిడ్డుకారి నాణ్యత పడిపోయే ప్రమాదం ఏర్పడింది. మిర్చి పూత రాలిపోవడంతోపాటు చిన్నకాయలు కుళ్లిపోవడం, మొక్కకు బూజు పట్టడం వంటివి జరుగుతున్నాయి. రాలిన పూత వల్ల అరక్వింటాళ్ వరకు పంట నష్టమని, చేతికొచ్చే పంట కూడా తక్కువ నాణ్యత ఉంటుందని రైతులు చెబుతున్నారు. పైర్లకు అవసరం లేని సమయంలో పడుతున్న వానలు పంటలను దెబ్బతీస్తున్నాయని రైతులు ఆవేదనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తమకు అండగా నిలవాలని, పొలాలను అధికారులు పరిశీలించి తెగుళ్ల నివారణకు సూచనలు చేయాలని, అందుకు అవసరమయ్యే మందులను ఉచితంగా సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

వానల కారణంగా దెబ్బతింటున్న పొగాకు పంట

48 మందికి కుక్కకాటు

ప్రజాశక్తి - రెంటచింతల

మేజర్ పంచాయతీ అయిన రెంటచింతలలోని పలు వీధుల్లో కుక్కలు స్వైర్వవిహారం చేస్తున్నాయి. గుంపులు గుంపులుగా తిష్టేసుకుని వచ్చిపోయేవారిని భయపెడుతున్నాయి. వీటిని చూసి పాఠశాల విద్యార్థులు, వృద్ధులు హడలిపోతున్నారు. గత సోమవారం వరకూ మండల వ్యాప్తంగా 48 మంది కుక్కకాటుకు గురై ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యాంటీ రాబిస్ ఇంజెక్షన్‌ను తీసుకుంటుండడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. అధికారులు సత్వరం స్పందించి కుక్కల బెడదను నివారించాలని, వాటికి సంతాన నియంత్రణ చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్లపై పశువులు..ఇబ్బందుల్లో ప్రజలు..

- ప్రమాదాలకు గురవుతున్న వాహన చోదకులు, పాదచారులు
- ఆవుల కారణంగా గతంలో ఇద్దరు మృత్యువాత
- నియంత్రణలో నిర్లక్ష్యంపై విమర్శలు

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

మాచర్ల పట్టణంలోని ప్రధాన రహదారులపై పశువులు యథేచ్ఛగా సంచరించడమే కాకుండా రోడ్లుపైనే తిష్ట వేయడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీటి వలన స్థానికులు తరుచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. పశువుల సంచారం కారణంగా ట్రాఫిక్ కష్టాలు ఎదురవుతున్నాయి. ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు పోలీస్ సిబ్బంది ఉన్నా పశువులు విషయంలో చర్యలేమీ తీసుకోకపోవడంతో స్థానికులు మరిన్ని ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లే రహదారిలో కూరగాయన మార్కెట్ వుండటంతో అక్కడ పశువులు సంచారం అధికంగా వుంటుంది. ఒక్కోసారి అంబులెన్సు పోవటానికి దారి దొరకదు. ప్రధాన కూడలి అయిన అంబేద్కర్ సెంటర్ నుంచి గుంటూరు వైపు బస్టాండ్ వరకు, సాగర్ వైపు రింగురోడ్డు సెంటర్ వరకు ఆవులు గుంపులు గుంపులుగా తిరుగుతున్నాయి. వీటివల్ల ఎలాంటి ప్రమాదం ముంచుకొస్తుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. గతంలో పలు ప్రమాదాలు జరిగాయి.

అంబేద్కర్ సెంటర్ ప్రాంతంలో రోడ్డుపైన వున్న ఆవులు

ఇద్దరి ప్రాణాలు బలికొన్న ఆవులు..

ఆవులు వల్ల గతంలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. అంబేద్కర్ సెంటర్ సమీపంలో ఎద్దు కొమ్ములతో పొడవగా ఒకరు చనిపోయారు. ప్రధాన రహదారి లాడ్జీల వద్ద మరొకర్ని ఆవు పొడవటానికి యత్నించగా తప్పించుకునే ప్రయత్నంలో లారీ ఢీకొని మృతిచెందాడు. నాలుగు రోజుల కిందట స్థానిక రామాలయం వద్ద ఆవుల గుంపు రోడ్డుపై తిరుగుతూ ఒకదానిని మరొకటి పొడుచుకుంటా వాహనదారుడ్ని ఢీ కొట్టడంతో వాహనదారుడికి గాయాలయ్యాయి. ఇలాంటి ప్రమాదాలు ఎన్నో జరిగాయి.

ఖర్చుకు వెరసి వీధుల్లోకి

ఆవులను వీధుల్లోకి తోలేస్తున్న పశువుల యజమానులు ప్రజలను ఇబ్బందుల పాలుచేస్తూ లాభసాటి వ్యాపారం చేస్తున్నారు. ఆవులను ప్రత్యేకంగా పొలాలకు తీసుకెళ్లి మేపటం లేదా పశువులను కొస్టంలో పెట్టి మేపటం వలన సమయం వృథాతో పాటు డబ్బు ఖర్చవుతుందని యాజమానులు వాటిని వీధుల్లోకి వదిలేస్తున్నారు. అవి వీధుల్లో దొరికిన ఆహారాన్ని మేస్తూ, ఒక్కోసారి తోపుడు బండ్ల మీద దాడి చేసి కాయగూరలు, పండ్లును తింటుంటాయి. యజమానులు రాత్రి వేళలో ఒకమారు తమ ఆవులు ఎక్కడెక్కడ ఉన్నాయో చూసుకొని వెళ్తారు. ఆవులకు కోడె దూడ పుడితే దానిని జాగ్రత్తగా పెంచి మంచి లాభానికి అమ్ముకుంటారు. అందువలనే ఆడ పశువులే అధికంగా కనపడాయి.

అధికారులు దృష్టి పెట్టాలి..

రహదారులపై పశువుల సంచారాన్ని నిలువరించేందుకు పురపాలక అధికారులు, పోలీసులు గానీ పెద్దగా పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. వర్షాల సమయంలో పశువులు రోడ్లపైన సంచరిస్తుండటంతో ప్రమాదాలకు ఆస్కారం ఎక్కువగా ఉన్నందున రోడ్లపై పశువుల సంచారాన్ని నియంత్రించేందుకు అధికారులు దృష్టి పెట్టాలి. ముఖ్యంగా పశువులను స్థానిక బందెల దొడ్లకు తరలించేలా చర్యలు తీసుకోవాలి. పశువుల పెంపకందారులను గుర్తించి, వారికి నోటీసులు జారీ చేయాలి. ఆ తర్వాత వారు వినిపించుకోకుంటే పశువులను దూరప్రాంతాల్లోని గోశాలకు తరలించాలి. ఏడేళ్ల కిందట పట్టణ సిఐగా ఉన్న చినమల్లయ్య ఆవుల యజమానులను పిలిపించి హెచ్చరించటంతో కొన్నాళ్లు పశువులు కనిపించలేదు. ఇప్పుడు కూడా ఆ చర్యలు తీసుకోవాలనే సూచనలు స్థానికుల నుండి వస్తున్నాయి.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-ఈపూరు

రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ కె.నాగేశ్వరరావు

సైబర్ నేరాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండడంతోపాటు అప్రమత్తంగా ఉండాలని నరసరావుపేట డీఎస్పీ కె.నాగేశ్వరరావు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఈపూరు పోలీస్‌స్టేషన్‌ను బుధవారం ఆయన సందర్శించారు. రికార్డులను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ క్రైమ్ నేరాలపై పోలీసులు అప్రమత్తంగా ఉండి కేసులు చేదించటంతో పాటు సొమ్మును రికవరీ చేస్తున్నామన్నారు. ఎల్ఈడి స్క్రీన్‌ను స్టేషన్లో రిసెప్షన్ వద్ద ఏర్పాటుచేసి 'మీతో మేము' అనే ప్రత్యేక కార్యక్రమం ద్వారా గంజాయి, డ్రగ్స్, రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్‌ను వాడాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు. డీఎస్పీ వెంట సిఐ కె.ప్రభాకర్, ఎస్ఐ ఎం.ఉమామహేశ్వరరావు ఉన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ సుప్రియరావు

పన్ను చెల్లింపులో నిబంధనలు పాటించండి

ఆదాయ పన్ను శాఖ అదనపు కమిషనర్ డాక్టర్ సుప్రియరావు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఆదాయపు పన్ను చెల్లింపుదారులు ప్రభుత్వం నిబంధనలకు అనుసరించి పన్నులు చెల్లించాలని ఆదాయ పన్ను శాఖ అదనపు కమిషనర్ డాక్టర్ ఒఆర్. సుప్రియరావు అన్నారు. పట్టణంలోని ఓ ఫంక్షన్ హాలులో బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ ఆదాయ పన్ను చెల్లించే వారికి సందేహాలుంటే వాటిని నివృత్తి చేయటానికి తమ సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉంటారన్నారు. ఆదాయపన్ను చెల్లింపులో పాటించాల్సిన పద్ధతులు, నిబంధనలను వివరించారు. ఆదాయ పన్ను శాఖాధికారి జి.అరుణ్ కుమార్ మాట్లాడుతూ డైరెక్ట్ టాక్స్ వివాద్ సే విశ్వాస్, మోసపూరిత రిఫండ్స్ అనే అంశాలపై మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాలను పన్ను చెల్లింపు దారులు వినియోగించుకోవాలని కోరారు. కచ్చితమైన క్లెయిమ్స్‌ను అందజేయాలన్నారు. రిటర్న్లు అందజేసేటప్పుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమానికి ఆడిటర్ జి.చంద్రశేఖర్ అధ్యక్షత వహించగా పల్నాడు జిల్లా టాక్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తూబాటి మూర్తి, గబ్బిటి బాలసుబ్రమణ్యం, కటకం శివరాం ప్రసాద్, సుబ్బారావుగుప్తా, వ్యాపారులు పాల్గొన్నారు.

21 ఏళ్ల తర్వాత రెంటచింతలలో మళ్లీ రాష్ట్రస్థాయి ఎడ్ల పందేలు

ప్రజాశక్తి - రెంటచింతల

మండల కేంద్రమైన రెంటచింతలలోని 21 ఏళ్ల తర్వాత సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో ఎడ్ల పోటీల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఐదు రోజులపాటు ఈ పోటీలు ఉంటాయి. ఫిబ్రవరి 2న కానుక మాత తిరుణాళ్ల నిర్వహించటం అదే సమయంలో చర్చి నిర్మించి 175 ఏళ్లు కావడంతో పాటు రూ.ఐదు కోట్లతో చేపట్టిన చర్చి పునర్నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయి. గతంలో ఎనిమిదేళ్ల పాటు ఎడ్ల పోటీలు నిర్వహించగా 2004లో జనవరి 29న అర్ధాంతరంగా నిలిపివేశారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ఎడ్ల జతల యజమానులు అప్పట్లో నిరాశగా వెనుదిరిగారు.

రాజధానిలో గులాబీల గుభాళింపు

పూలసాగుపై మక్కువ చూపుతున్న రైతులు

రాజధాని ప్రాంతం తుళ్లూరు - పెదపరిమి మధ్య గులాబీ సాగు

విక్రయానికి పూలు సిద్ధం చేస్తున్న మహిళ

ప్రజాశక్తి - తుళ్లూరు

'పూలలో రాణిగా పిలవబడే గులాబీ సాగు పట్ల రైతులు మక్కువ చూపుతున్నారు. సాగు ఆశాజన కంగా ఉండడంతో సంప్రదాయ పంటల వైపు నుంచి గులాబీల సాగు పట్ల రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. పెదపరిమి - తుళ్లూరు మధ్య గులాబీల సౌరభం చూపరులను ఆకట్టు కోవడంతో పాటు పరిసరాలను ఆహ్లాదకరంగా మారుస్తోంది. సౌందర్యాన్ని ఇనుమడింపజేసే ఔషధాలలో వాడడంతో పాటు పెళ్లి మండపాల అలంకరణ, పూజలు తదితర కార్యక్రమాలలో గులాబీలను వాడుతుంటారు. ఒకసారి మొక్క నాటిన తరువాత 5 - 6 ఏళ్ల పాటు దిగుబడి వచ్చే వీలువుంటుంది... 'తుళ్లూరు - పెదపరిమి మధ్య గులాబీల సాగు జరుగుతోంది. రాజధాని నిర్మాణం నుంచి మిన హాయించడంతో పెదపరిమిలో పంటల సాగు ప్రక్రియ కొనసాగు తోంది. ప్రధాన రహదారి పక్కన ఎర్రని గులాబీలు కంటికి ఆకర్షణీయంగా కనిపిస్తుండడంతో వాహనదారులు కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. వాహనాలు నిలిపివేసి గులాబీలను కొనుగోలు చేస్తున్నారు. గుంటూరు, పరిసర ప్రాంతాల నుంచి రాజధాని అమరావతి కి రాకపోకలు పెరిగాయి. రాజధాని మార్గంలో రోడ్డుపక్కన ఎర్రని గులాబీలు ఆకర్షణీయంగా కనిపిస్తుండడంతో గులాబీల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. పెదపరిమికి చెందిన గోపి అనే రైతు రెండు ఎకరాలలో గులాబీ సాగు చేస్తున్నారు. ప్రధాన రహదారి పక్కన వాహనదారులు, చిన్న వ్యాపారులకు అమ్మడంతో పాటు విజయవాడ మార్కెట్‌కు గులాబీ పువ్వులను గోతాలలో తరలించి అమ్మకాలు చేయడం జరుగుతుందని రైతు గోపి చెప్పారు. తాను రెండు ఎకరాలలో గులాబీలను సాగు చేస్తున్నా నన్నారు. గులాబీల సాగుకు ఎకరాకు రూ 2 లక్షల వరకు ఖర్చు అవుతుందని, ఎక్కువ సార్లు ఇంజన్లతో నీరు పెట్టాల్సిరావడం, నల్లమచ్చ, ఎండు మచ్చ తదితర తెగుళ్ల సోకకుండా మందులు వాడాలని గోపి చెప్పారు. చేలో కలుపు నివారణకు ఖర్చు చేయాల్చి ఉంటుందని, ఏడాది పొడవునా గులాబీల సాగుకు అవకాశం ఉన్నప్పటికీ వాతావ రణం అనుకూలించాలన్నాడు. భార్యాభర్తలం ఉదయం 10 గంటలకు చేలోకి వస్తే తిరిగి ఇంటికి వెళ్లే సరికి పొద్దు పోతు ందని, గులాబీల సాగు సులువేమీ కాదని గోపి అన్నారు. గులాబీలతో పాటు బంతిపూలు సాగు చేస్తున్నా నని, కుటుంబ జీవనానికి అవసరమైన ఆదాయం సమ కూరుతోందని సంతృప్తి వ్యక్తం చేశారు. గులాబీలు కిలో రూ 80 నుంచి 90 లకు అమ్ముతామని, ఏడాది పొడవునా పంట దిగుబడి వస్తుందని, వాతావరణం అనుకూలిస్తే ఎకరాకు ఏడాదికి రూ లక్ష వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉందని అన్నారు. పెదపరిమితో పాటు కృష్ణానదికి సమీపంలోనూ గులాబీలు సాగు చేస్తున్నారు.

మంత్రి లోకేష్ కార్మికులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

రిలే నిరాహార దీక్ష లో పాల్గొన్న కార్మికులు, మాట్లాడుతున్న సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

తమ న్యాయమైన సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఎసిసి కార్మికుల సమస్య పరిష్కారం చేస్తానని చెప్పిన మంత్రి నారా లోకేష్ మాట నిలబెట్టుకోవాలని, సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, ఏ ఐ ఎఫ్ టి యు నాయకులు కే ఆదినారాయణ అన్నారు. తాడేపల్లి పట్టణ పరిధిలోని ఏసీసీ కార్మికుల రిలే నిరాహార దీక్షలు 22వ రోజైన బుధవారం కొనసాగాయి. ఈ దీక్ష లను సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, ఏఐఎఫ్ టి యు నాయకులు కే ఆదినారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏ సీసీ కార్మికుల సమస్యను మరింత జటిలం చేస్తున్న యాజమాన్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం మేతక వైఖరి అవలంబిస్తుందని అన్నారు. కార్మికులకు 42 కోట్ల రూపాయలు ఇవ్వాలని లేబర్ కోర్టు ఆర్డర్స్ ఉన్నా కూడా రాష్ట్ర ప్రభుత్వం సమస్యను పరిష్కరించి, కార్మికులకు తగు న్యాయం చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. గత ఎన్నికల సమయంలో ఎసిసి కార్మికుల సమస్యను పరిష్కరిస్తానని చెప్పారని, తక్షణమే నారా లోకేష్ మాట నిలబెట్టుకోవాలని అన్నారు. అదే విధంగా తమ సమస్యను పరిష్కరించాలని క్రిస్మస్ పండగ రోజు కూడా దీక్షలలో కార్మికులు పాల్గొనడం అభినందించదగ్గ విషయమని సిఐటియు నాయకులు దుర్గారావు అన్నారు. ఈ దీక్షలలో కూర్చున్న తుపాకులు నాగేశ్వరరావు, ఎం సుబ్బారావు, ఎస్కే కాసిం, శంషుద్దీన్, ఎం శివరామయ్య లను అభినందించారు. ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ కన్వీనర్ కే స్టీవెన్, బి అంకయ్య, ఎం ఆశీర్వాదం,అరిష్, గురవయ్య, రమాదేవి, దుర్గ భవాని, సాంబయ్య, టి కృష్ణ, సూర్య ప్రకాష్, జానీ తదితరులు పాల్గొన్నారు.

పెనుగొండ 'దీపిక' తెలుగు సాహిత్యానికి కరదీపిక

పెనుగొండకు అవగాహన సంస్థ ఆధ్వర్యంలో అభినందన

ప్రజాశక్తి-గుంటూరు

కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుకు ఎంపికైన అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారా యణకు బుధవారం అవగాహన సంస్థ ఆధ్వర్యం లో స్థానిక అరండల్‌పేటలోని సంస్థ కార్యాలయంలో అభినందన సభ నిర్వహిం చారు. విద్యావేత్త ఆర్.రాము ఈ సభకు అధ్యక్షత వహించారు.ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ భూసురుపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 50 ఏళ్లకు పైగా తాను నమ్మిన అరసంలో కొన సాగుతూ కార్యకర్తగా, నాయకుడిగా, రచయి తగా పెనుగొండ కృషి చేస్తున్నా రన్నారు. అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్ష పదవి చేపట్టిన తొలి తెలుగు రచయిత అని, పెనుగొండ లక్ష్మీనారాయణకు కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం దక్కడం ఆయన ప్రతిభకు తగిన గుర్తింపు అన్నారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ పెనుగొండ అరసం జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికవ్వటంతోనే ఏనాడో ఖ్యాతి వచ్చిందని, నేడు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుతో ఆయన ఖ్యాతి మరింత పెరిగిందన్నారు. పెనుగొండ తన సాహిత్య ప్రస్థానంతో రెండు, మూడు తరాలను ప్రభావితం చేశారన్నారు. పెనుగొండ మాట్లాడుతూ తాము కమ్యూని జాన్ని విశ్వసిస్తానని, తన మార్గం కమ్యూనిజమని, కమ్యూ నిస్టు ఉద్యమం మరింత బలపడాలని కోరుకుం టున్నానని అన్నారు. సాహిత్యం, సాంస్కృతిక రంగంలో మార్పులు రావాల్సి ఉందన్నారు. సాహితీ సమాఖ్య కార్యదర్శి ఎస్.వి.ఎస్ లక్ష్మీనారాయణ మాట్లా డుతూ సుదీర్ఘకాలంగా సాహిత్య రచనలు చేస్తూ మరుగున పడిన సాహిత్యాన్ని వెలుగులోకి తేవటంలో విశేష కృషి చేసిన పెనుగొండకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు రావడం అభ్యుదయ సాహిత్యానికి మరింత విలువను పెంచుతుం దన్నారు. కార్యక్రమంలో అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, రైతు నాయకులు డాక్టర్ కొల్లా రాజమోహన్, రైతు గ్రంధాల రచయిత జొన్నలగడ్డ రామారావు, ఆలోకం పెద్దబ్బాయి తదితరులు పాల్గొని లక్ష్మీనారాయణ కృషిని అభినందించారు.

బాలపురస్కార్ అవార్డుకు మంగళగిరి బాలిక జెస్సీరాజ్ ఎంపిక

ప్రజాశక్తి-గుంటూరు : సాహస బాలలకు కేంద్రం ప్రభుత్వం ప్రతి ఏటా డిసెంబర్ 26న వీర బాలల దినోత్సవం సందర్భంగా ఇచ్చే వార్డులకు గుంటూరు జిల్లా నుండి మంగళగిరికి చెందిన బాలిక మాత్రపు జెస్సీరాజ్ ఎంపికైనట్లు జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ సాధికారత అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు జిల్లా నుండి వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన ఐదుగురిని జిల్లా కలెక్టర్ కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయగా, జెస్సీరాజ్ ఎంపికైనట్లు చెప్పారు. ఈ బాలిక న్యూజిల్యాండ్‌లో నిర్వహించిన ప్రపంచ ఆర్టిస్టిక్ స్కేటింగ్ పోటీల్లో భారతదేశం తరపున పాల్గొని అత్యుత్తమ ప్రతిభ చూపిందని, అంతర్జాతీయ స్థాయిలో ఆర్టిస్టిక్ స్కేటింగ్‌లో బంగారు పతకం సాధించినందుకుగాను ప్రధానమంత్రి బాలపురస్కార్-2024కు ఎంపికైందని తెలిపారు. నేడు ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో ప్రధాని చేతులమీదుగా బాలిక అవార్డును అందుకుంటుందన్నారు.

క్రీస్తు బోధనలు స్ఫూర్తిదాయకం

నార్త్‌ప్యారిస్ చర్చిలో ఎమ్మెల్యే గళ్లా మాధవి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

క్రిస్మస్ పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా చర్చిలలో జరిగిన ప్రార్థనల్లో పలువురు ప్రముఖులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గుంటూరు నార్త్ ప్యారిస్ చర్చిలో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ క్రీస్తు జీవితం, బోధనలు అందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. ఆకాశమంత సహనం, అవధులు లేని త్యాగం, శాంతియుత సహజీవనం, శత్రువుల పట్ల సైతం క్షమాగుణం ఇవన్నీ జీసస్ తన జీవితం ద్వారా మనకు ఇచ్చిన సందేశాలనీ, వీటిని మనం తప్పక ఆచరించాలని, సకల మానవాళికి ఏసు క్రీస్తు ప్రవచించిన ప్రేమ, కరుణ, ఇతరుల పట్ల ఆచరిస్తే ప్రపంచం లో శాంతి నెలకొంటుందన్నారు. చర్చిలోని పాస్టర్ లు ఆమెకు దీవెనలు అందించారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

నేడు సిపిఐ శతవార్షికోత్సవ ర్యాలీ, సభ

ప్రజాశక్తి-గుంటూరు

భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతున్న సందర్భంగా నేడు గుంటూరులోని బిఆర్ స్టేడియం నుండి గాంధీపార్క్ వరకూ ప్రదర్శన, అనంతరం బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ తెలియజేశారు. బుధవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో శతవార్షికోత్సవ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జంగాల మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యో ద్యమంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందని, కుల పీడన, ఆర్థిక దోపిడీ లేని సమ సమాజ నిర్మాణం లక్ష్యంగా, దున్నేవాడికి భూమి ప్రకృతి సృష్టించిన సంపద అన్ని వర్గాలకు సమానంగా పంచాలని నిరంతరం పోరాడిన చరిత్ర సిపిఐకే దక్కుతుందన్నారు. ఈ క్రమంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాలు వాడవాడాల నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గుంటూరులో జరిగే బహిరంగ సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని, కావున నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. పోస్టర్ ఆవిష్కరణలో నగర కార్యదర్శి కె.మాల్యాద్రి, జిల్లా నాయకులు మేడా హనుమంతరావు, ఇప్ట జాతీయ కార్యదర్శి గని, నాయకులు చనిపోతుల శ్రీనివాసరావు, పి. జగన్నాథం, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

28న ఉచిత మధుమేహ వ్యాధి వైద్యశిబిరం

ప్రజాశక్తి- మాచర్ల

స్థానిక భార్గవి హాస్పిటల్ నూతన భవనం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 28న ఉచిత షుగర్ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కటకం నాగేశ్వరావు తెలిపారు. శిబిరంలో బిఎస్ (తినక ముందు), పిపిబిఎస్ (తిన్న తర్వాత), హెచ్‌బి ఎ 1సి, గుండె పరీక్ష, కిడ్నీ పరీక్షలు ఉచితంగా చేయనున్నట్లు పేర్కొన్నారు. డయాబెటిస్ స్పెషలిస్ట్ డాక్టర్ కె.పి.చారి వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. మాచర్ల పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని వియోగించుకోవాలని కోరారు. రక్త పరీక్షలు చేయించుకునే వాళ్లు ఉదయాన్నే పరగడుపున రావాలని సూచించారు.

సీపీఐ జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి - అమరావతి

సీపీఐ శత వార్షికోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన అమరావతిలో బుధవారం ఆ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బైరాపట్నం రామకృష్ణ, మహిళా నాయకులు మేడా మల్లేశ్వరి, కోటమ్మ, పుల్లమ్మ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

అభిమానుల సమక్షంలో వేడుకలు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చిరుమామిళ్ల మధుబాబు హైదరాబాద్‌లోని తన నివాసంలో బుధవారం పుట్టినరోజు వేడుక జరుపుకొన్నారు. పలువురు ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

యథేచ్ఛగా విద్యుత్తు చౌర్యం

- **పట్టించుకోని యంత్రాంగం**
- **మరోవైపు సామాన్య వినియోగదారులపై ఛార్జీల బాదుడు**

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఓవైపు ట్రూ అప్ ఛార్జీలు, స్మార్ట్ మీటర్ల బిగింపు అంటూ విద్యుత్తు వినియోగదారులపై ప్రభుత్వం మోయలేని భారం మోపుతోంది. మరోవైపు పట్టణం, గ్రామం అనే తేడా లేకుండా విద్యుత్తు అక్రమ వినియోగం యథేచ్ఛగా సాగిపోతోంది. విద్యుత్తు చౌర్యాన్ని నివారించాల్సిన ఆ శాఖాధికారులు నిద్రావస్థలో ఉన్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమాలను అరికట్టి, ప్రజలకు నాణ్యమైన విద్యుత్తును అందించాల్సిన విభాగ అధికారులు.. సామాన్యుల నడ్డి విరిచేందుకే ప్రాధాన్యమిస్తున్నారని ప్రజా సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. అటు వీధి దీపాలకు సైతం స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారు. ఆ భారం కూడా పన్నుల రూపంలో ప్రజలపైనే పడుతోందని చెబుతున్నారు. దీంతో ఇంటా బయట బిల్లుల మోతతో నియోజకవర్గ ప్రజలు అల్లాడిపోతున్నారు.

అక్రమ వాడకంపై చర్యలేవీ?

నియోజకవర్గంలో తరచూ విద్యుత్తు అంతరాయాలు, లోవోల్టేజీ సమస్యలు వేధిస్తున్నాయి. విద్యుత్తు చౌర్యమూ ఇందుకు ఒక కారణమని స్థానికులు అంటున్నారు. పండగలు, శుభకార్యాలు, భారీ కార్య క్రమాలు జరిగేటప్పుడు వాడే వాడకం పూర్తిగా అక్రమమని ఆ శాఖవారే చెబుతున్నారు.

ఒక్క చిలకలూరిపేటలోనే సుమారు రోజులో వెయ్యి నుంచి 1,300 యూనిట్ల వరకు ఇలా అక్రమంగా వినియోగిస్తున్నట్లు అంచనా. ఈ విధంగా నియోజకవర్గంలో చూసుకుంటే.. రూ.లక్షల్లో శాఖ ఆదాయానికి గండి పడుతోందని చెబుతున్నారు. ఇలా అక్రమాలను నిరోధించలేని అధికారులు.. ఆ నష్టాన్నీ సాధారణ వినియోగదారులపైనే వేస్తున్నారని, ఏవేవో ఛార్జీలంటూ భారం మోపుతున్నారని వాపోతున్నారు.

వీధి దీపాల స్తంభానికి బిగించిన స్మార్ట్ మీటర్

ప్రజలపై విద్యుత్తు భారం తగదు

- రేపు నిరసన కార్యక్రమాలకు వైసీపీ పిలుపు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రజలపై విద్యుత్తు భారం మోపుతున్న కూటమి ప్రభుత్వ తీరును ఖండిస్తూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు శుక్రవారం చేపట్టనున్న పోరుబాట కార్యక్రమాన్ని నియోజకవర్గ వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో జయప్రదం చేయాలని నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గుంటూరు రోడ్డులోని వైసిపి కార్యాలయం నుంచి బరంపేట విద్యుత్ శాఖ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ఉన్నతాధికారులకు వినతిపత్రం ఇస్తామని చెప్పారు. కూటమి ప్రభుత్వ ఆరు నెలల పాలనలో రెండు సార్లు విద్యుత్ చార్జీలను పెంచి, ప్రజలపై పెను భారాన్ని మోపిందని తెలిపారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి మోసం చేసిందని.. ఇప్పుడు విద్యుత్ ఛార్జీలను, నిత్యావసరాల ధరలను పెంచుకుంటూ పోతూ సామాన్య ప్రజలపై కక్ష తీర్చుకుంటోందని విమర్శించారు.

మాట్లాడుతున్న వైసీపీ నాయకులు

క్రీస్తు సందేశం.. సర్వమానవాళికి ఆదర్శం

- ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి- వెల్దుర్తి

ఏసుక్రీస్తు సందేశం సర్వమానవాళికి ఆదర్శమని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి అన్నారు. బుధవారం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా మండల కేంద్రమైన వెల్దుర్తి లూథరన్ ప్రార్థన మందిరంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో ఆయన పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డిని సంఘ పెద్దలు ఘనంగా సత్కరించారు.

మాచర్ల : పట్టణంతోపాటు వివిధ గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ప్రార్థనా మందిరాలను సర్వాంగ సుందరంగా విద్యుద్దీపాలతో అలంకరించారు. క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవుల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.

సాగరమాత ఆలయంలో క్రిస్మస్ వేడుకలు

విజయపురిసౌత్ : విజయపురిసౌత్‌లోని పుణ్యక్షేత్రమైన సాగరమాత దేవాలయంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విచారణ గురువులు పామిశెట్టి జోసెఫ్ బాలసాగర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం దివ్యబలి పూజ కార్యక్రమం నిర్వహించారు. దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పశువులపాక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో పాస్టర్ జోసెఫ్ తంబి, డీకెన్ బాల తదితరులు పాల్గొన్నారు.

సత్తెనపల్లిటౌన్ : సర్వ మానవాళికి క్రీస్తు బోధనలు అనుసరణీయమని మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి అన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. క్రిస్మస్ కేకు కట్ చేశారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దాసరి జ్ఞాన్‌రాజ్‌పాల్, పీసీసీ కార్యదర్శి మాదంశెట్టి వేదాద్రి, చాంద్‌బాషా, కొత్త లక్ష్మయ్య, ఆరీఫ్, కోట ఆనంద్, జె.పాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

యడ్లపాడు : నరేంద్ర సువర్ణ కుమారి ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ సందర్భంగా మండల కేంద్రమైన యడ్లపాడులోని మాత ప్రార్థనా మందిరం వద్ద పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వై.ప్రసాదరావు, ఉపాధ్యక్షులు కె.శిల్ప, కోశాధికారి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నాదెండ్ల

మండలంలోని చౌటుపాలెం బైబిల్ ఫెయిత్ లూథరన్ చర్చిలో బుధవారం క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో పేదలకు, వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. తొలుత చర్చి పాస్టర్ రెవరెండ్ గల్లా పీటర్ ప్రత్యేక క్రిస్మస్ సందేశం వినిపించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ వలేటి హిమవంతరావు మాట్లాడుతూ పేదలను అదుకోవడమంటే భగవంతునికి సేవ చేయటమే అన్నారు. ఏజీపీ దాసరి చిట్టిబాబు, సొసైటీ ఉపాధ్యక్షులు గేరా యాకోబు, హరిబాబు, జంపని రామారావు, జగ్రిపోతుల బుల్లిబాబు, తుర్లపాడు గ్రామ మాజీ సర్పంచ్ వడ్లన సతీష్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

చిత్రాలు(వరుసగా..) : క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జూలకంటి, కేకు కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వరరెడ్డి, ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవ మహిళలు..,
మహిళలకు నిత్యావసరాలు, చీరల పంపిణీ

29న గుంటూరులో జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు

ప్రజాశక్తి-మంగళగిరి

ఈ నెల 29న గుంటూరు పట్టణంలోని ఏటీ అగ్రహారం సెంట్రల్ స్కూల్లో గుంటూరు జిల్లా సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ మాస్టర్స్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్, బెంచ్‌ప్రెస్ ఛాంపియన్‌షిప్ పోటీలను నిర్వహించనున్నట్లు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కె.విజయభాస్కరరావు, ప్రధాన కార్యదర్శి షేక్ సంధాని బుధవారం తెలిపారు. మహిళలు, పురుషుల విభాగాల్లో పోటీలు ఉంటాయని.. ఆసక్తి గల వారు వయసు ధ్రువీకరణ పత్రాలతో వెళ్లవచ్చని పేర్కొన్నారు. వివరాలకు 97008 44497, 93463 07979 నంబర్లను సంప్రదించాలని కోరారు.

నేడు, రేపు ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి -మేడికొండూరు

మండలంలోని పేరేచర్ల ఇంటెల్ హై స్కూల్ వద్ద ఈనెల 26, 27వ తేదీల్లో మాదాల గోవర్ధనరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు పాఠశాల డైరెక్టర్ డాక్టర్ కోనూరి జయకుమార్ తెలిపారు. ప్రముఖ గుండె సంబంధిత వైద్య నిపుణులు డాక్టర్ ఐ.మారుతి ప్రసాద్, డాక్టర్ జి.దీప్తి పాల్గొని రోగులకు వైద్య సేవలు ఉచితంగా అందిస్తారని చెప్పారు. శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు మంగళగిరిలో సీపీఐ వందేళ్ల వేడుక

ప్రజాశక్తి-మంగళగిరి

సీపీఐ వందేళ్ల వేడుక సందర్భంగా గురువారం సాయంత్రం మంగళగిరి భారత కమ్యూనిస్టు పార్టీ వేములపల్లి శ్రీకష్ణ భవన్ ఎదుట బహిరంగ సభ నిర్వహించనున్నట్లు నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ తెలిపారు. ఈ సభలో 70 సంవత్సరాలు నిండిన పార్టీ సభ్యులను సత్కరించనున్నట్లు పేర్కొన్నారు.

నేడు మంగళగిరికి వంగవీటి రాధా

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని గురువారం నిర్వహించే పలు కార్యక్రమాలలో టీడీపీ నాయకులు వంగవీటి రాధాకృష్ణ పాల్గొంటారని ఆ పార్టీ నేత రంగశెట్టి నరేంద్ర(బాబీ) తెలిపారు. దివంగత నేత వంగవీటి మోహన రంగా వర్ధంతి సందర్భంగా నగర పాలక సంస్థ ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించనున్నట్లు చెప్పారు.

పేదలకు, వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి-తెనాలిరూరల్

మండలంలోని పెదరావూరు గ్రామంలో స్వాతంత్ర్య సమర యోధురాలు కల్లూరి తులసమ్మ 114వ జయంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళిలర్పించారు. అనంతరం వృద్ధులకు, పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ వ్యాపారవేత్త ఎం.సీతారామయ్య, శాఖమూరి తిమ్మానాయుడు, తెలుగుదేశం నాయకులు పాలడుగు సురేంద్ర, కొడాలి పూర్ణచంద్రరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవులు

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు

ప్రజాశక్తి-మంగళగిరి

క్రిస్మస్ పర్వదినాన్ని క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకొన్నారు. మంగళగిరి పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న చర్చిల్లో మంగళవారం అర్ధరాత్రి నుంచి ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. శాంతి దూత మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రార్థనల్లో పాస్టర్ ఎం.సుధీర్, వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జి డి.వేమారెడ్డి, రెవరెండ్ రవికుమార్, శాంతిదూత మినిస్ట్రీస్ అధ్యక్షులు కె.రూపస్, రిటైర్డ్ మేజర్ వీఆర్ చారి తదితరులు పాల్గొన్నారు.

పెదనందిపాడు: క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని క్రిస్మస్ వేడుకలు మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. చర్చిలు విద్యుత్ దీపాల అలంకరణలతో దేదీప్యమానంగా వెలుగొందాయి. పిల్లలు, పెద్దలు నూతన వస్త్రాలు ధరించి ప్రార్థనల్లో పాల్గొన్నారు. శాంతి, ప్రేమ, కరుణ ప్రపంచానికి అందించిన మహనీయుడు ఏసుక్రీస్తు అని సంఘ కాపరులు అన్నారు.

తెనాలిరూరల్ : మిరుమిట్లు గొలిపే విద్యుత్ కాంతులతో పట్టణంలో క్రీస్తు మందిరాలు విరాజిల్లాయి. ప్రత్యేక ప్రార్థనలు, ఆరాధనలతో చర్చిలు కిటకిటలాడాయి. సండే స్కూల్ విద్యార్థులు శాంతాక్లాజ్ వేషధారణలతో ఆకట్టుకుంటున్నారు. పెదరావూరులో డాక్టర్ చిట్టిబాబు క్రిస్మస్ ఆరాధన నిర్వహించారు. క్రీస్తు కపాలయం శతవార్షిక లూథరన్ దేవాలయం, ఐతానగర్ గురు మండలంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

దుగ్గిరాల : మండల వ్యాప్తంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కొవ్వొత్తులు వెలిగించి స్తుతి గీతాలు ఆలపించారు. పాస్టర్లు, విచారణ గురువులు బైబిల్ ప్రవచనాలు చదివి వినిపించారు.

నిరాశ్రయులకు నిత్యావసరాల పంపిణీ

తెనాలిరూరల్ : ఏమీ లేనివారికి సహాయపడటమే నిజమైన క్రిస్మస్ పండగ అని సినీ దర్శకుడు దిలీప్ రాజా అన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా బుధవారం నిరాశ్రయులకు నూతన వస్త్రాలు, అన్నదానం, నిత్యావసరాలను పంపిణీ చేశారు. వారితో కలసి క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. అనంతరం పలువురు గిరిజన బాలికలకు స్కూల్ బ్యాగులను అందజేశారు.

పిల్లలకు స్కూల్ బ్యాగుల పంపిణీ..

చర్చిలో కేకు కట్ చేస్తున్న పాస్టర్

చికిత్సతో క్షయ వ్యాధి నివారణ సులువే..

- వ్యాధి లక్షణాలుంటే త్వరగా వైద్యులను సంప్రదించాలి
- వైద్యాధికారి అబ్దుల్ ఇజాస్ రెహమాన్

ప్రజాశక్తి - దుగ్గిరాల

టీబీ నివారణకు అధునాతన వైద్యం అందుబాటులోకి వచ్చిందని.. రోగులు త్వరగా గుర్తించి, చికిత్స ప్రారంభిస్తే వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని జిల్లాస్థాయిలో ఉత్తమ టీబీ చికిత్స అవార్డు గ్రహీత, స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ అబ్దుల్ ఇజాస్ రెహమాన్ తెలిపారు. టీబీ నిర్మూలనకు ప్రభుత్వ వైద్యశాలలో ఉచితంగా చికిత్స అందజేస్తున్నామని చెప్పారు. లక్షణాలు ఉన్న వ్యక్తులు వెంటనే వైద్యున్ని సంప్రదించి, మందులు వాడాలని సూచించారు. బుధవారం దుగ్గిరాలలో ఆయన మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా ప్రస్తుతం 18 మంది క్షయ వ్యాధిగ్రస్తులు చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. చికిత్స పొందని వ్యాధిగ్రస్తుడి తుమ్ము, దగ్గు ద్వారా వ్యాధి వ్యాపిస్తుందని తెలిపారు. వ్యాధిగ్రస్తుడు రెండు వారాలు చికిత్స పొందినట్లయితే.. అనంతరం తుమ్మినా, దగ్గినా బ్యాక్టీరియా వ్యాపించదన్నారు. సాధారణంగా క్షయ ఊపిరితిత్తుల రేకులు, వెన్ను ఎముకలు, కీళ్లకు వస్తుందని.. ఆరు రేట్లు అధికంగా ఊపిరితిత్తులకే వస్తుందని తెలిపారు. సకాలంలో సరైన వైద్యం పొందితే పూర్తిగా నయం అవుతుందన్నారు. చలిజ్వరం, నీరసం, బరువు తగ్గడం, ఛాతినొప్పి, దగ్గు, తుమ్ములు, ఆకలి తగ్గడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలని సూచించారు.

వివరాలు వెల్లడిస్తున్న వైద్యాధికారి ఇజాస్ రెహమాన్

అందుబాటులో వైద్యం

ప్రస్తుతం దుగ్గిరాల ఆరోగ్య కేంద్రంలోలో సీబీ నాట్ అనే పరికరం ద్వారా పరీక్ష చేసి, వ్యాధి నిర్ధారించి అత్యంత ప్రభావవంతమైన మందులు ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్న ప్రతి చోటా టీబీ ముక్తభారత్ సంక్రమణ కార్యక్రమంలో భాగంగా టీబి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. క్షయరోగులకు బలవర్ధకమైన ఆహారం కోసం నెలకు రూ.500 చొప్పున ఆరు నెలలపాటు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. జబ్బు బరిన పడిన వారి కుటుంబ సభ్యులతోపాటు, పరిసర ప్రాంత ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రారంభ దశలో వైద్యం అందిస్తే రోగి త్వరగా కోలుకోవడమేకాక.. మరికొంతమందికి వ్యాప్తి చెందకుండా ఉంటుందని వివరించారు.

జాతీయ స్థాయి పోటీలకు మందపాడు విద్యార్థినులు

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని మందపాడు జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు శాంతా భూలక్ష్మి బుధవారం తెలిపారు. గత నెలలో యనమదలలో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్-17 బేస్ బాల్ పోటీలలో ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టు తరఫున వసుంధర, సత్యవతి, కీర్తన ప్రాతినిధ్యం వహించినట్లు చెప్పారు. ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టు రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన జట్టులో సత్యవతి, కీర్తన జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఇటీవల పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో జరిగిన అండర్-19 బేస్ బాల్ పోటీలలో పాఠశాలకు చెందిన వెన్నెల, పావని, నాగలక్ష్మి ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించారని వివరించారు. ఈ జట్టు రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రథమ స్థానం సాధించగా.. అందులో పావని, నాగలక్ష్మి జాతీయ జట్టుకు ఎంపికయ్యారని తెలిపారు. విద్యార్థులను హెచ్‌ఎంతోపాటు.. పాఠశాల నిర్మాణ దాత వజ్రాల అప్పిరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు కడియం జయరావు, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు. అండర్ -17 విభాగంలో ఎంపికైన క్రీడాకారులు ఢిల్లీలోనూ, అండర్ -19 విభాగం వారు మహారాష్ట్ర నాందేడ్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు.

శ్రీ వీరాంజనేయ స్వీట్స్, బేకరీ ప్రారంభం

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి గౌతమబుద్ధా రోడ్డులో బుధవారం శ్రీ వీరాంజనేయ స్వీట్స్ అండ్ బేకరీ ప్రారంభమైంది. మెయిన్ బజారులోని శ్రీ వీరాంజనేయ స్వీట్స్‌కు వందేళ్ల చరిత్ర ఉంది. వినియోగదారులకు మరింత చేరువయ్యేందుకు వీలుగా గౌతమ బుద్ధా రోడ్డులో మరో బ్రాంచిని ప్రారంభించినట్లు ప్రొప్రయిటర్లు జంజనం శ్రీనివాసరావు, వేణుగోపాల్, దినేష్, నాగ విజయ్ కుమార్ తెలిపారు. నాలుగు తరాలుగా శ్రీ వీరాంజనేయ స్వీట్స్ వ్యాపారాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 1922లో జంజనం వీరాంజనేయులు, అంజయ్య మిఠాయికొట్టుగా ఆరంభమైన ఈ స్వీటు షాపు.. తదుపరి 1965 నుంచి 2010 వరకు జంజనం వీరాంజనేయులు అండ్ సన్స్ పేరిట జంజనం నాగేశ్వరరావు, వెంకన్న కొనసాగించినట్లు తెలిపారు. 1992 నుంచి శ్రీ వీరాంజనేయ స్వీట్స్ పేరిట జంజనం శ్రీనివాసరావు, వేణుగోపాల్ నిర్వహిస్తూ మార్కెట్లో తమకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు పొందారు. 2020 నుంచి మెయిన్ బజారులోనే శ్రీ వీరాంజనేయ స్వీట్స్ అండ్ బేకరిగా వ్యాపారాన్ని జంజనం దినేష్, విజయ్, తేజ్ కమల్ విస్తృతపరిచారు. రుచికరమైన నేతి మిఠాయిలు, మిల్క్ స్వీట్స్, కాజు స్వీట్స్, హాట్స్, అన్నిరకముల కూల్ కేకులు తాజాగా లభిస్తాయని శ్రీనివాసరావు తెలిపారు.

ఘనంగా వేడుకలు

ప్రజాశక్తి-మంగళగిరి

భారత రత్న అటల్ బిహరి వాజపేయి శత జయంతి, భారత రాజ్యాంగ దిన వేడుకలను మంగళగిరి మండలం నౌలూరు మాక్కేవారిపేట ఎస్సీ కమ్యూనిటీ హాల్లో బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ పంచుమర్తి ప్రసాద్, బి.నరసింహారావు, రాష్ట్ర యువ మోర్చా ప్రధాన కార్యదర్శి నవనీత్‌కృష్ణ రెడ్డి, ఇతర నాయకులు అమ్మయ్య చౌదరి, తుల్లిమిల్లి శ్రీనివాసరావు, తులిమెల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1 మెయిన్‌కు 1:100 చొప్పున ఎంపిక చేయాలి

ఏపీపీఎస్‌సి ఛైర్‌పర్సన్‌కు ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు వినతి

ప్రజాశక్తి -గుంటూరు

గ్రూప్-1 పరీక్ష ప్రిలిమినరీ నుండి మెయిన్‌కు 1:100 చొప్పున ఎంపిక చేయాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు కోరారు. విజయవాడలోని ఏపి పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్‌పర్సన్ అనురాధను కలసి వినతి పత్రం అందజేశారు. లక్ష్మణరావు మాట్లాడుతు 1:50 చొప్పున ప్రిలిమినరీ ఫలితాలు విడుదల చేశారని, వేలాది మంది అభ్యర్థులు ప్రశ్న పత్రం సంక్లిష్టత దృష్ట్యా ఫలితాలు తిరిగి ప్రకటించాలని కోరుతున్నామని చెప్పారు. ఇప్పటికే గ్రూప్ -2 డివైజ్ఞ పరీక్షలకు ప్రిలిమినరీ నుండి మెయిన్‌కు 1:100 చొప్పున ప్రకటించాలని, అదే పద్ధతిలో గ్రూప్-1 ఫలితాలు ప్రకటించాలని వినతి పత్రంలో కోరినట్లు ఎమ్మెల్సీ లక్ష్మణరావు తెలిపారు.

అనురాధకు వినతి పత్రం అందజేస్తున్న లక్ష్మణరావు

డైరీ ఆవిష్కరణ చేస్తున్న అసోసియేషన్ ఏపి చైర్మన్ తదితరులు

క్రెడాయ్ నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు

కాన్ఫడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ (క్రెడాయ్) గుంటూరు వారి 2025 నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ, క్రెడాయ్ సర్వసభ్య సమావేశం బుధవారం ఇన్నర్‌రింగురోడ్డులోని శ్రీ కన్వెన్షన్‌లో క్రెడాయ్ గుంటూరు చాప్టర్ అధ్యక్షులు మామిడి రాము అధ్యక్షతన నిర్వహించారు. క్రెడాయ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ ఆళ్ల శివారెడ్డి, క్రెడాయ్ గుంటూరు చైర్మన్ ఆరుమళ్ల సతీష్‌రెడ్డి, ప్రెసిడెంట్ రాము, సెక్రెటరీ మెట్టు సాంబశివారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ టి.వినోద్‌రెడ్డి, వి.నాగేశ్వరరావు చేతులమీదుగా నూతన సంవత్సర డైరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆళ్ల శివారెడ్డి మాట్లాడుతూ ఈ డైరీలో జిఒలు పొందుపరచటం జరిగిందన్నారు. రాబోయే కొత్త సంవత్సరంలో ప్రభుత్వం బిల్డింగ్ రూల్స్‌కు సంబంధించి కొత్త జిఒ ఇవ్వనున్నారని తెలియజేస్తూ కొత్త జిఒ బిల్డర్స్ అందరికీ ఉపయోగపడేలా ఉంటుందన్నారు. గుంటూరు చైర్మన్ సతీష్‌రెడ్డి మాట్లాడుతూ డైరి తీసుకురావటానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. మామిడి రాము మాట్లాడుతూ క్రెడాయ్ సభ్యులు అందరూ క్రెడాయ్ నేషనల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం భవనాలు నిర్మించి ఎలాంటి డీవియేషన్స్ లేకుండా నిర్మాణాలు చేపట్టాలని కోరారు. రాబోయే కొత్త జిఒ నిబంధనలు, రెగ్యులైజేషన్ ప్రకారం భవన నిర్మాణం చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో మాజేటి ప్రసాద్, ఎం.బసివిరెడ్డి, కె.కమలాకర్‌రెడ్డి, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే నసీర్ అహ్మద్

వాజ్‌పేయి విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి వేడుకల్లో భాగంగా గుంటూరు నాజ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వాజ్‌పేయి విగ్రహాన్ని ఎమ్మెల్యేలు నసీర్ అహ్మద్, గళ్లా మాధవి బుధవారం ఆవిష్కరించారు. సభకు బిజెపి తూర్పు నియోజకవర్గం నాయకులు డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్ అధ్యక్షత వహించారు. భారతదేశ రాజకీయాలలో అద్భుతమైన చతురత కలిగిన నాయకుల్లో వాజ్‌పేయి ఒకరిని వక్తలు కొనియాడారు. పాలన దక్షత కల్గిన వాడని ప్రశంసించారు. జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, బిజెపి జిల్లా ఇంచార్జి తమనంపూడి రామకష్ణ రెడ్డి, పార్టీ నాయకులు సురేష్ కుమార్, భీమినేని చంద్రశేఖర్, చరక కుమార్ గౌడ్, చెరుకూరి తిరుపతిరావు, చుండూరు ఉమామహేశ్వరావు, జంధ్యాల రామలింగ శాస్త్రి, తుల్లిమిల్లి శ్రీనివాస్, మంత్రి సుగుణ, షేక్ రఫీ, మోతే శేషగిరి,కామేపల్లి వెంకటేశ్వర్లు, వీరేంద్ర కుమార్, అబ్దుల్ హుద్దూస్, అప్పిశెట్టి రంగారావు, ధార అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లతో బేజారు

ప్రజాశక్తి - తుళ్లూరు

ఇసుక ట్రాక్టర్లతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. మితిమీరిన వేగంతో లౌడ్ స్పీకర్లతో రాకపోకలు సాగిస్తున్న ట్రాక్టర్లు, లారీలతో హడలిపోతున్నారు. మండలంలోని లింగాయపాలెం, బోరుపాలెం, తాళ్లాయపాలెం, ఉద్దండ్రాయనిపాలెం ఇసుక రేవుల నుంచి ఇసుక గుంటూరు తదితర ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు. రాజధాని ప్రాంతం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి కార్మికులు, ఇతరులు వస్తుండడంతో గ్రామాల్లో క్రమేపీ రద్దీ పెరుగుతోంది. రద్దీ ఉన్నా కొంతమంది ట్రాక్టర్, లారీల డ్రైవర్లు ఇష్టారాజ్యంగా వాహనాలను నడుపుతున్నారని ప్రజలు

రాయపూడిలో ఇసుక ట్రాక్టర్ల కు గ్రామంలోకి ప్రవేశం లేదని ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

ట్రాక్టర్ ట్రక్ జాయింట్ తొలగడంతో రోడ్డుపై నిలిచిపోయిన ట్రక్కు

మండిపడుతున్నారు. మితిమీరిన వేగంతో వాహనాలు నడిపితే ఊరుకునేది లేదని హెచ్చరించినా కొంతమంది వాహనదారులు ఖాతరు చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 19 వ తేదీన వేగంగా వస్తున్న ఇసుక ట్రాక్టర్ ట్రక్కుకు ఉన్న జాయింట్ ఊడిపోయింది. తుళ్లూరులోని సినిమా హాలు సమీపంలో జరిగిన సంఘటనలో ప్రమాదం జరగక పోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. అతివేగం వద్దంటూ వారిస్తున్నా ట్రాక్టర్ డ్రైవర్లు పెడచెవిన పెడుతుం డడంతో రాయపూడి గ్రామస్తులు తమ గ్రామంలోకి ట్రాక్టర్లు రావటానికి వీలు లేదంటూ హెచ్చరించారు. ట్రాక్టర్లు, లారీలు రాకపోకలు సాగించే రహదారుల పక్కన'ఇసుక ట్రాక్టర్లకు గ్రామంలోకి ప్రవేశం లేదని ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.ట్రాక్టర్లు, లారీల మితిమీరిన వేగానికి కళ్లెం వేయాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

28, 29 తేదీల్లో ప్రపంచ తెలుగు రచయితల మహాసభ

విజయవాడ కేబీఎన్ కళాశాలలో

అవనిగడ్డ ఎంఎల్ఏ మండలి బుద్ధప్రసాద్

ప్రజాశక్తి- విజయవాడ

తెలుగు భాషకు వెలుగులు అద్దడమే లక్ష్యంగా ప్రపంచ తెలుగు రచయితల 6వ మహాసభలను నిర్వహించ తలపెట్టినట్లు మాజీ ఉపసభాపతి, ప్రపంచ తెలుగు రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. విజయవాడలోని కాకరపర్తి భావన్నారాయణ (కేబీఎన్) కళాశాల కేంద్రంగా ఈ నెల 28, 29 తేదీల్లో ఆరో మహాసభలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. యువతకు ఈ సభల్లో అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం పర్యావరణ పరిరక్షణ కూడా చాలా కీలకమనే అంశాన్ని సభల ద్వారా ముందుకు తీసుకెళ్తామన్నారు. రెండు రోజులు జరిగే మహాసభల సభా ప్రాంగణానికి అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు, కార్యక్రమాలు జరిగే ప్రధాన వేదికకు 'ఈనాడు' సంస్థల అధినేత దివంగత రామోజీరావు పేరు పెడుతున్నట్లు బుద్ధప్రసాద్ తెలిపారు. తెలుగు రాష్ట్రం, భాష కోసం జీవితాంతం కృషి చేసిన ఈ ఇద్దరు మహనీయులను స్మరించు కునేందుకు ఇదో గొప్ప అవకాశమన్నారు. ప్రపంచ తెలుగు రచయితల సంఘం, కృష్ణా జిల్లా రచయితల సంఘం, కె.బి.ఎన్. కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరో మహాసభలను ఈనెల 28న సుప్రీంకోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకటరమణ ప్రారంభిస్తా రని బుద్ధప్రసాద్ తెలిపారు. ఏపీ శాసనసభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు, ఉపసభాపతి కనుమూరు రఘురామ కృష్ణరాజు, ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే సుజనా చౌదరి, మార్గదర్శి మేనేజింగ్ డైరెక్టర్ శైలజా కిరణ్ తదితర ప్రముఖులు ప్రారంభోత్సవానికి హాజరవుతున్నట్లు వెల్లడిం చారు. తెలుగు భాష, సాహిత్యాలను ఆధుని కీకరించే లక్ష్యంతో ఈ మహాసభలు నిర్వహిం చనున్నామన్నారు. ఈ సందర్భంగా 'మార్పు' పేరుతో 500 పుటల ప్రత్యేక ప్రచురణను వెలువరించనున్నట్లు చెప్పారు. మహాసభల్లో భాగంగా రామోజీరావు ప్రధాన వేదికతో పాటు మరో రెండు వేదికలపై తెలుగు వెలుగుల సభలు, శాస్త్ర సాంకేతిక సదస్సు పత్రికా సంపాదకులు- సినీ యర్ పాత్రికేయుల సదస్సు, ప్రసార రంగాల సదస్సు మహిళా సదస్సు, సాంస్కృతిక రంగ సదస్సు, రాజకీయ ప్రతినిధుల సదస్సు, సాహితీ సంస్థలు, ఇతర రాష్ట్రాల ప్రతినిధుల సదస్సు, యువ కవులతో సమ్మే ళనం, శత జయంతి కార్యక్రమాలు జరుగుతాయని బుద్ధప్రసాద్ ప్రకటించారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ విదేశాల్లో స్థిరపడిన రచయితలు, కవులు, మాతృ భాషాభిమానులు పెద్దఎత్తున మహాసభల్లో పాల్గొంటారన్నారు. ఇప్పటి వరకు 1200 మంది ప్రతినిధులు, 300 మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారని, 100 మందికి పైగా అతిథులు పాల్గొంటున్నారని వెల్లడించారు. ప్రపంచ తెలుగు రచయితల మహాసభల అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి.వి.పూర్ణచందు, ఎస్ కేబీవీవీ డాక్టర్ వంగల నారాయణరావు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

వరిసాగులో నారుమడి దశే కీలకం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పైరు దృఢంగా పెరగాలన్నా తెగుళ్లు చీడ పీడల నివారణ నాణ్యమైన విత్తనం ఎంపికపై ఆధారపడి ఉంటుంది. మెరుగైన, ఆరోగ్యక రమైన విత్తనం ఎంపిక చేసుకోలేక పోతే ఎన్ని ఎరువులు వేసినా పంట ఎదుగుదల దిగుబడి అంతంత మాత్రంగానే ఉంటుంది. ఈ ఏడాది వరి సాగు చేసిన రైతులకు పంట చివరి కాలంలో కురిసిన అకాల వర్షాలు కొంత మేర చేదు అనుభవం, నష్టాలు మిగిల్చినప్పటికీ కొందరు రైతులు దాళ్వా సాగుకు సిద్ధం అవుతున్నారు. నారుపోసే ముందే విత్తనాల ఎంపికలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయాధికారులు చెబుతు న్నారు. నారుమడుల విధానంలో మొలక శాతం తక్కువగా ఉన్నట్లయితే నారు కొరత ఏర్పడుతుందని ఈ నేపథ్యంలో నారు మడి సిద్ధం చేసే ముందు మొలక శాతం పరిశీలించి నారు మడి సిద్ధం చేసుకోవడం మంచి విధానమని సూచిస్తున్నారు. మొలక శాతం

రొంపిచర్ల మండలంలో దాళ్వా సాగుకు నారుమడి సిద్ధం చేస్తున్న రైతులు

తక్కువగా ఉన్నట్లయితే నాటు వేసే సమయంలో నారు సరిపడక వరి మొక్కల మధ్య దూరం పెరిగి మరలా మధ్య, మధ్యలో నాట్లు వేసుకోవలసివస్తుందని తెలుపుతున్నారు. ఈ సమస్య లను అధిగమించేందుకు విత్తనాల ఎంపికలో రైతులు జాగ్రత్తలు తీసుకోవటంతో పాటు వరి విత్తనాల్లో మొలక శాతాన్ని పరిశీలించి విత్తనాలు చల్లుకోవాలని వ్యవ సాయాధికారులు చెబుతున్నారు.

విత్తన దుకాణాల్లో విస్తృత తనిఖీలు

పల్నాడు జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఐ. మురళి

రైతులకు విత్తన దుకాణ దారులు నాణ్యమైన విత్తనాలు అందజేసేలా వ్యవసాయ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేసేలా వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశాలు జారీ చేశాం. గుర్తింపు లేని నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. దుకాణ దారుడు విత్తనాల నాణ్యతను మొలక శాతం పరీక్షించిన తర్వాత రైతులకు విక్రయించాలి. మెత్తగా ఉండే పలుచని గుడ్డను మడతలుగా వేసి 100 వరి విత్తన గింజలను మడతల మధ్య ఉంచి ఒక రోజు మొత్తం పూర్తిగా నీటిలో నానబెట్టాలి. తర్వాత పైకి తీసి 24 గంటలు పొడిగా ఉండే గుడ్డ లేదా గడ్డితో కప్పి మండే కట్టి 5 రోజుల తర్వత మొలక శాతాన్ని లెక్క కట్టాలన్నారు. 80 గింజలు తక్కువ కాకుండా మొలకెత్తినట్లయితే అవి నాణ్యమైనట్లుగా గుర్తించి మొత్తం విత్తనాలను నానబెట్టుకోవచ్చన్నారు. రైతులు మేలైన విత్తనాలను ఎంపిక చేసుకోవడం ద్వారానే పైరు ఆరోగ్యంగా పెరిగి ఆశించిన దిగుబడులు సాధించవచ్చు.